జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | ఆదివారం 12 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# అన్ని మున్సిపాల్టీల్లో స్మార్ట్ స్ట్రీట్ బజార్లు

- వినూత్న ఆలోచనతో తొలిసారిగా నెల్లూరులో ఏర్పాటు
- ఇది చూస్తుంటూ.. మనం నెల్లూరులో ఉన్నామా? లేకుంటే విదేశాల్లో ఉన్నామా? అనే ఆలోచన వస్తుంది
- ఈ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం
- మద్యం అడ్డు పెట్టుకుని తప్పులు మీద తప్పులు చేశారు
- ఇటీవల నకిలీ మద్యం పట్టుకున్నాం
- ఈ కేసులో తమ పార్టీ వారు ఉన్నా.. వారిని సైతం సస్పెండ్ చేశాం
- ఇకపై మద్యం సీసాలపై హాలోగ్రామ్ ఉంటుంది.. దీనిని ఫోన్‌లో స్కాన్ చేస్తే మొత్తం వివరాలు వస్తాయి

**అమరావతి**

మోడరన్ కంటైనర్స్‌తో స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను ఏర్పాటు చేశామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వినూత్న ఆలోచనతో తొలిసారిగా నెల్లూరులో వీటిని ఏర్పాటు చేశామని వివరించారు. ఇది చూస్తుంటూ.. మనం నెల్లూరులో ఉన్నామా? లేకుంటే విదేశాల్లో ఉన్నామా? అనే ఆలోచన వస్తుందని ఆయన పేర్కొన్నారు. శనివారం నెల్లూరు మైపాడు గేటు వద్ద స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను వర్చువల్ విధానం ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో అన్ని మున్సిపాల్టీలలో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేస్తామని - మిగతా3లో



# మహిళలకే తొలి ప్రాధాన్యత

- సమాజంలో మార్పు.. మహిళల ద్వారానే సాధ్యం: పవన్
- 'నా పైన పుస్తక ప్రభావం ఎంతో ఉంది.. పుస్తక పఠనం ద్వారా ఎన్నో నేర్చుకున్నాను
- నేను మారిపోయాను అని కమ్యూనిస్టులు అంటున్నారు... కానీ నేను ఎప్పుడూ ఒకే ఆలోచనతో ఉంటాను
- లక్ష్మీముట్టేన్ పూరి రాసిన సూర్యుడిని కబళించింది అంటే.. ఎంతో శక్తి వంతులు అని అర్థం.
- ఓజీ అంటే ఏమిటి అని ఎలా చూశారో.. పుస్తకం టైటిల్ కూడా ఉత్సకతను రేకెత్తించేలా ఉంది

## 'నేనెప్పుడూ అలా అనలేదు'

మీడియాపై డీకే శివకుమార్ సీరియస్

నేను ముఖ్యమంత్రిని అయ్యే సమయం దగ్గరపడుతోంది అని నేను ఎక్కడా అనలేదు

కొంత మంది నేను సీఎం కావాలి అంటూ నినాదాలు చేస్తూ హడావిడి చేస్తున్నారు

కానీ, నా తలరాత ఏంటో నాకు తెలుసు. నాకేం తొందరలేదు

# వ్యవసాయ ఎగుమతులు రెట్టింపు



- రైతుల శ్రేయస్సు కోసం లెక్కలేనన్ని సంస్కరణలు తెచ్చాం
- రైతులకు గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదు
- 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది
- గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుంది
- రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13 లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చింది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

# బీహార్‌లో 100 స్థానాల్లో పోటీకి ఎంఐఎం సిద్ధం!



- గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఐదురెట్లు ఎక్కువ స్థానాల్లో పోటీకి దిగుతున్నాం
- రాష్ట్రంలో ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ కూటములకు ప్రత్యామ్నాయంగా మూడో రాజకీయ శక్తిగా ఎదగడమే తమ లక్ష్యం
- మా సత్తాను ప్రత్యర్థులకు చూపిస్తాం.. మా బలాన్ని తక్కువ అంచనా వేయలేరు"

# బాణసంచా తయారీలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

రాష్ట్ర విపత్తు ప్రతిస్పందనచ అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ రమణ



**అమరావతి**

బాణసంచా తయారీ, నిర్వహణ, నిల్వ ప్రక్రియలలో భద్రతా ప్రమాణాలను పాటించి అగ్ని ప్రమాదాలు, పేలుళ్లను నివారించేందుకు నిర్దేశించిన ప్రామాణిక నిర్వహణ విధానాలను ఖచ్చితంగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పీవీ రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పేలుడు పదార్థాల నియమాలు, 2008 కి అనుగుణంగా, లైసెన్స్ పొందిన తయారీదారులు విధిగా భద్రతా చర్యలను పాటించాలని వీటిలో ముఖ్యంగా తయారీ భవనాలు బేస్మెంట్లు లేకుండా ఒకే అంతస్తు నిర్మాణాలుగా ఉండాలన్నారు. బాణసంచా తయారీ షెడ్లు - మిగతా3లో



# అరట్టై వాడండి..

- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు
- వాట్సప్ అకౌంట్ పునరుద్ధరణకు సంబంధించి సుప్రీంకోర్టులో ఓ పిటిషన్
- వాట్సప్ లేకపోతే ఏం.. అరట్టై వాడొచ్చు కదా
- వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుంది?
- కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి.. వాటిని ఉపయోగించొచ్చు!

# విశాఖకు మహర్దశ!

- క్యూకడుతున్న ఐటీ కంపెనీలు
- విశాఖపట్నం త్వరలో ఐటీ, డేటా సెంటర్ల హబ్‌గా మారనుంది.
- రూ.1500 కోట్ల పెట్టుబడితో సిఫీ నిర్మించే ఐటీ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ అక్టోబర్ 12న ప్రారంభం కానున్నాయి
- మంత్రి నారా లోకేష్ లక్ష్యంగా 5 లక్షల ఐటీ ఉద్యోగాల సృష్టితో విశాఖ భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్‌వేగా రూపుదిద్దుకుంటుంది.



**అమరావతి**

విశాఖపట్నానికి మహర్దశ పట్టనుంది. ఐటీ కంపెనీలు ఒక దాని వెంట మరొకటి క్యూ కడుతుండటంతో త్వరలోనే ఉత్తరాంధ్ర రూపురేఖలు మారనున్నాయి. అతి కొద్ది కాలంలోనే విశాఖ డేటా సెంటర్ల హబ్‌గా రూపుదిద్దుకోనుంది. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ దిశగా శరవేగంగా అడుగులు వేస్తున్నారు. అక్టోబర్ 12న విశాఖలో మొట్టమొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్(%జూూ%) కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాక వల్ల భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ రూపుదిద్దుకోవడంతో పాటు సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయనుంది. రాష్ట్రంలో సాంకేతిక రంగం అభివృద్ధిలో భాగంగా మంత్రి నారా లోకేష్ నాస్ డాక్ లో నమోదైన దేశ ప్రముఖ డిజిటల్ ఐసీటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ సిఫీ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ నిర్మించబోయే 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ - మిగతా3లో

# వ్యవసాయ ఎగుమతులు రెట్టింపు



**న్యూఢిల్లీ:** రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణతో రైతులు, దేశంలోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13 లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయంపై ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు.

వ్యవసాయ ఎగుమతులు రెట్టింపు

దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళ్తున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు.

వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోందన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు.

## బీహార్‌లో 100 స్థానాల్లో పోటీకి ఎంఐఎం సిద్ధం..!

బీహార్లో అసెంబ్లీ ఎన్నికల జోరు ఊపందుకుంది. దాంతో పార్టీల మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఈ క్రమంలో అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. బీహార్ ఎన్నికల్లో ఏకంగా 100 స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ప్రతిపక్ష మహాఘట్బంధన్‌లో చేరడం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఒంటరిగా తమ బలాన్ని నిరూపించుకోవాలని ఎంఐఎ నిర్ణయించింది. ఈ పరిణామం బీహార్ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఐదురెట్లు ఎక్కువ స్థానాల్లో పోటీకి దిగుతున్నామని ఎంఐఎం బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ చెప్పారు. రాష్ట్రంలో ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ కూటములకు ప్రత్యామ్నాయంగా మూడో రాజకీయ శక్తిగా ఎదగడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మా సత్తాను ప్రత్యర్థులకు చూపిస్తామని, మా బలాన్ని తక్కువ అంచనా వేయలేరు" అని ఆయన అన్నారు.పొత్తు కోసం తాను ఆర్జేడీ అధినేతలు లాలూప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్‌లకు లేఖ రాసినా వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదని అఖ్తరుల్ ఇమాన్ తెలిపారు. దాంతో 100 స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించామని అన్నారు. కొన్ని భావసారూప్యత కలిగిన పార్టీలతో మూడో ఫ్రంట్ ఏర్పాటు విషయమై చర్చిస్తున్నామని, మరికొన్ని రోజుల్లో దీనిపై పూర్తి స్పష్టత వస్తుందని చెప్పారు. కాగా 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ఏకంగా ఐదు స్థానాల్లో గెలిచింది. ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు ఆర్జేడీలో చేరడంతో ప్రస్తుతం అఖ్తరుల్ ఇమాన్ మాత్రమే పార్టీ ఏకైక శాసనసభ్యుడిగా ఉన్నారు. బీహార్‌లో 17 శాతానికి పైగా ఉన్న ముస్లిం జనాభానే లక్ష్యంగా చేసుకుని ఎంఐఎం తమ వ్యూహాలకు పదునుపెడుతోంది. ఇటీవల పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా సీమాంచల్ ప్రాంతంలో పర్యటించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఆయా స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎంఐఎం పోటీతో సెక్యులర్ ఓట్లు చీలి బీజేపీకి లాభం చేకూరుతుందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాగా తమ పార్టీ ఏ కూటమికి 'బీ-టీమ్' కాదని ఎంఐఎం నేతలు స్పష్టం చేస్తున్నారు.

# కరూర్ తొక్కిసలాట..
# మృతుల కుటుంబాల చెంతకు నటుడు విజయ్?



కరూర్ తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 41 మంది కుటుంబాలను ప్రముఖ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ఆదివారం కలవనున్నట్లు సమాచారం. అయితే బాధిత కుటుంబాల ఇంటింటికి వెళ్లి కాకుండా అందరినీ ఒక ప్రత్యేక వేదికపై విజయ్ కలువనున్నట్లు టీవీకే పార్టీ ప్రకటించింది. ధర్మపురి జిల్లా లో ప్రత్యేక వేదికను సిద్ధం చేస్తున్నారు. విజయ్ తొక్కిసలాటలో మరణించిన 41 మంది కుటుంబాల సభ్యులతో మాట్లాడి పరామర్శించనున్నారు. వారికి ధైర్యం చెప్పనున్నారు. కాగా కరూర్‌లో సెప్టెంబర్ 27న టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ భారీ ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఆ ర్యాలీకి జనం ఊహించని రీతిలో తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 41 మంది మరణించారు. పలువురు గాయపడ్డారు. అయితే విజయ్ బాధితులను కలిసే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రతను ఏర్పాటు చేయాలని టీవీకే పార్టీ విజ్ఞప్తి చేసింది. అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. వేదిక నుంచి ఒక కిలోమీటరు మేర ప్రజలు ఎవరూ రాకుండా చర్యలు తీసుకోవాలని పార్టీ వర్గాలు కోరాయి. కేవలం బాధిత కుటుంబాలకు మాత్రమే వేదిక వద్దకు ప్రవేశం ఉంటుందని వారు తెలిపారు.

## అరట్టై వాడండి..



నేటికాలంలో వాట్సప్ గురించి తెలియని వారంటూ ఉండరు. ప్రతి ఒక్కరి సెల్ ఫోన్ లో ఈ ఫీచర్ తప్పనిసరి గా ఉంటుంది. ఇక కొందరు అయితే తెల్లవారింది మొదలు పడుకునే వరకు వాట్సాప్ చాట్ లో మునిగి తేలుతుంటారు. అయితే ఇటీవల విదేశీ వస్తువులను, ఫీచర్లను వాడవద్దు అనే నినాదం పెరిగింది. ఈ క్రమంలోనే వాట్సప్‌కు పోటీగా స్వదేశీ మెసేజింగ్ యాప్ 'అరట్టై' వచ్చింది. ప్రస్తుతం దీని పేరు నెట్టింట మార్మోగుతోంది. తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనూ అరట్టై గురించి ప్రస్తావన వచ్చింది. మరి..ఏ సందర్భంలో వచ్చింది, ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.. వాట్సప్ అకౌంట్ పునరుద్ధరణకు సంబంధించి సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. దానిపై శనివారం సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వాట్సప్ లేకపోతే ఏం.. అరట్టై వాడొచ్చు కదా అని సూచించింది. తన ఖాతాను వాట్సప్ బ్లాక్ చేసిందని, దాన్ని పునరుద్ధరించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఓ వ్యక్తి రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. సోషల్ మీడియాలో ఉన్నట్టుండి ఇలా అకౌంట్లను నిషేధించకుండా ఉండేలా మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషనర్ సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని కోరాడు. దీనిపై న్యాయస్థానం కూడా ఒకింత అసహనం వ్యక్తంచేసింది. వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుంది? అని ప్రశ్నించింది. పిటిషనర్ ఓ డయాగ్నిక్ సెంటర్‌లో పనిచేస్తున్నాడని, వాట్సప్‌లోనే తన క్లయింట్‌లతో టచ్‌లో ఉన్నారని, ఉన్నట్టుండి ఆ ఖాతాను బ్లాక్ చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది బదులిచ్చాడు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయని, వాటిని ఉపయోగించొచ్చు కదా..! అని ప్రశ్నించింది. ఈ మధ్యే స్వదేశీ యాప్ 'అరట్టై' కూడా వచ్చింది. దాన్ని వాడుకోండని సూచించింది. దీనిపై ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను కొట్టేసింది. సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలకు కంగుతిన్న పిటిషనర్.. కోర్టు అనుమతితో తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నాడు.ద

## నిజంగా శాంతి కోసం కృషి చేసే వ్యక్తులనే ఎంపిక చేస్తాం..
# వైట్‌హౌస్‌కు నోబెల్ కమిటీ కౌంటర్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నిరాశ ఎదురైన విషయం తెలిసిందే. నోబెల్ శాంతి బహుమతిపై ట్రంప్ పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి. ట్రంప్ 'శాంతి' ఆశలపై నీళ్లు చల్లుతూ 2025 నోబెల్ శాంతి బహుమతి వెనెజువెలా ప్రధాన ప్రతిపక్ష నాయకురాలు, ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న మరియా కొరీనా మచాడోకు నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే. ట్రంప్‌ను కాకుండా వెనెజువెలా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడోను నోబెల్ శాంతి బహుమతికి ఎంపిక చేయడంపై వైట్‌హౌస్ అసంతృప్తి వ్యక్తం చేసింది. మచాడోని ఎంపిక చేయడం ద్వారా నోబెల్ కమిటీ శాంతి కన్నా రాజకీయాలకే ప్రాధాన్యం ఇచ్చిందని విమర్శించింది. వైట్‌హౌస్ విమర్శలపై నోబెల్ కమిటీ స్పందించింది. 'శాంతి' ప్రకటన విషయంలో నియమ, నిబంధనల ప్రకారమే నడుచుకున్నట్లు తెలిపింది. కమిటీ చైర్మన్ జోర్గెన్ వాట్నే ఫ్రైడ్నెస్ మాట్లాడుతూ.. 'నోబెల్ అవార్డుల ఎంపికకు ముందు అన్నిరకాలుగా పరిశీలన జరుపుతాం. అవార్డు అందుకోవడానికి అన్ని అర్హతలు ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే ఎంపిక చేస్తాం. నోబెల్ పీస్ ప్రైజ్ కోసం ఏటా వేల సంఖ్యలో దరఖాస్తులు వస్తాయి. వాటన్నింటినీ పరిశీలించి నిజంగా శాంతి కోసం కృషి చేసే వ్యక్తులనే ఎంపిక చేస్తాం. నోబెల్ బహుమతి గ్రహీతల ఫొటోలు ఉన్న గదిలో కమిటీ కూర్చుంటుంది. ఆ గదిలో ధైర్యం, సమగ్రత నిండి ఉంటాయి. చేసిన కృషి, ఆల్ఫ్రెడ్ నోబెల్ అభీష్టంపైనే మా నిర్ణయం ఆధారపడి ఉంటుంది. ఇందులో ఇతర అంశాలు ఏవీ ప్రభావం చూపబోవు' అని స్పష్టం చేశారు.

## 'నేనెప్పుడూ అలా అనలేదు'



**బెంగళూరు:** కర్ణాటకలో ముఖ్య మంత్రి మార్పు అంశం మళ్లీ తెర మీదకు వచ్చింది. ఈ ఏడాది చివరి నాటికి ఆ మార్పు తథ్యమంటూ అక్కడి మీడియా చానెల్స్ వరుసబెట్టి కథనాలు ఇస్తున్నాయి. ఈ క్రమంలో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేరిట కొన్ని కథనాలు వెలువడు తున్నాయి. దీంతో కన్నడ మీడియాపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను ముఖ్యమంత్రిని అయ్యే సమయం దగ్గరపడుతోంది అని నేను ఎక్కడా అనలేదు. కొంత మంది నేను సీఎం కావాలి అంటూ నినాదాలు చేస్తూ హడావిడి చేస్తున్నారు. కానీ, నా తలరాత ఏంటో నాకు తెలుసు. నాకేం తొందరలేదు అని వ్యాఖ్యానించారాయన. ఈ క్రమంలో.. కొన్ని మీడియా సంస్థలు తన వ్యాఖ్యలను వక్రీకరించి ప్రసారం చేస్తున్నాయని, అలా అసత్య ప్రచారాలు చేస్తే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. తానేం సీఎం పదవికి ఆశపడడం లేదని మరోసారి స్పష్టం చేసిన డీకే.. తాను రాజకీయాల కోసం కాదని, ప్రజల సేవ కోసం పని చేస్తున్నానని అన్నారు. ఈ నేపథ్యంలో.. ఈ అంశంపై మరోసారి తనను సంప్రదిస్తే మీడియాకు సహకరించబోనని స్పష్టం చేశారు. బెంగళూరులో లాల్‌బాగ్ వద్ద శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పై వ్యాఖ్యలు చేశారు.

# చైనాపై అదనంగా 100 శాతం సుంకాలు!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాల బాంబు పేల్చారు. చైనా దిగుమతులపై అదనంగా 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ టారిఫ్‌లు నవంబరు 1 నుంచి అమల్లోకి రానున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే చైనాపై 30శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. వాణిజ్యంపై చైనా అసాధారంగా దూకుడుగా వ్యవహరిస్తోందంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టారు. "చైనా తయారీ వస్తువులు ఏ దేశం నుంచి దిగుమతి అయినా.. చైనా ఏ ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి చేసినా వాటికి ఈ సుంకాలు వర్తిస్తాయి" అని అమెరికా అధ్యక్షుడు తన పోస్ట్‌లో వెల్లడించారు. ఇది అన్ని దేశాలను ప్రభావితం చేస్తుందని, ఇందులో ఎలాంటి మినహాయింపు ఉండబోదని తెలిపారు. నవంబరు 1 నుంచి లేదా ముందుగానే ఈ టారిఫ్‌లు అమల్లోకి రావచ్చన్నారు. చైనా తీసుకునే తదుపరి చర్యలను బట్టి దీనిపై యూఎస్ నిర్ణయం ఉంటుందన్నారు. అలాగే, క్రిటికల్ సాఫ్ట్‌వేర్‌ను ఇతర దేశాలతో పంచుకోవడంపై నియంత్రణ విధిస్తున్నట్లు వివరించారు. అమెరికా తయారుచేసే దాదాపు ప్రతి ఉత్పత్తి పైనా భారీగా ఎగుమతి ఆంక్షలు విధించాలని చైనా యోచిస్తోందనే నివేదికల ఆధారంగా తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అమెరికాకు అరుదైన ఖనిజాలు ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తంచేసిన ట్రంప్.. భారీ సుంకాలు విధిస్తానంటూ హెచ్చరికలు చేశారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీని రద్దు చేసుకుంటానంటూ బెదిరింపులకు దిగారు. ఇది జరిగిన కొన్ని గంటలకే ట్రంప్ సుంకాల ప్రకటన చేయడం గమనార్హం. ఇక, గతంలోనూ అమెరికా- చైనాల మధ్య వాణిజ్యయుద్ధం నడిచిన సంగతి తెలిసిందే. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య జరిగిన వాణిజ్య వివాదం తగ్గించే లక్ష్యంగా ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. ఈ క్రమంలో ట్రేడ్ డీల్‌కు ఇరుదేశాలు అంగీకరించినప్పటికీ.. అది ఓ కొలిక్కి రాలేదు. ఈ క్రమంలో తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి.

## బెంగాల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌కు బెదిరింపులు..
## దీదీపై 'ఈసీ' సీరియస్!




అవినీతి ఆరోపణల పేరిట.. పశ్చిమ బెంగాల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మనోజ్ అగర్వాల్‌ను సీఎం మమతా బెనర్జీ బెదిరించినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఈ వ్యవహారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఆ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో కావాలని 'ఈసీ' అడిగినట్లు జాతీయ మీడియాలో కథనం వచ్చింది. బెంగాల్ సీఈవో మనోజ్ అగర్వాల్ తన హద్దులను దాటితే ఆయనపై ఉన్న అవినీతి ఆరోపణలను బయటపెడతానని మమతా బెనర్జీ ఇటీవల ఓ సమావేశంలో వ్యాఖ్యానించినట్లు సమాచారం. అదేవిధంగా రాష్ట్ర అధికారులను కూడా ఆయన బెదిరిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఆరోపించారు. 2011లో సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి.. ఓ సీఈవోపై దీదీ ఈ స్థాయిలో ఆరోపణలు చేయడం ఇదే మొదటిసారి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వ్యాఖ్యల క్లిప్పింగ్, దాని అనువాద ప్రతిని అందజేయాలని సీఈవో కార్యాలయానికి ఈసీ సూచనలు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం వచ్చింది. మమతా వ్యాఖ్యలను ఖండిస్తూ అంతకుముందు ప్రతిపక్ష నేత సువేందు అధికారి నేతృత్వంలో భాజపా ఎమ్మెల్యేలు ఎన్నికల సంఘానికి ఓ లేఖ సమర్పించారు. సీఈవోను బెదిరించినందుకు సీఎంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు.

# అన్ని మున్సిపాల్టీల్లో స్మార్ట్ స్ట్రీట్ బజార్లు

-మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. ఈ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అరాచకాలు చేశారంటూ వైసీపీని విమర్శించారు. మద్యం అడ్డు పెట్టుకుని తప్పులు మీద తప్పులు చేశారని మండిపడ్డారు. ఇటీవల నకిలీ మద్యం పట్టుకున్నామని.. ఈ కేసులో తమ పార్టీ వారు ఉన్నా.. వారిని సైతం సస్పెండ్ చేశామని గుర్తు చేశారు. కానీ దీనిని సైతం రాజకీయం చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై మద్యం సీసాలపై హోలోగ్రామ్ ఉంటుందని.. దీనిని ఫోన్‌లో స్కాన్ చేస్తే మొత్తం వివరాలు వస్తాయని ప్రజలకు తెలిపారు. రాష్ట్రంలో శవ రాజకీయాలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై నిప్పులు చెరిగారు. తప్పుడు ప్రచారాలు చేస్తే తాట తీస్తానంటూ వారిని హెచ్చరించారు. ఆడబిడ్డల జోలికి వస్తే సహించబోమని క్లియర్ కట్‌గా వార్నింగ్ ఇచ్చారు. తాము మంచిగా ఉంటామని.. మీ జీవన ప్రమాణాల కోసం పని చేస్తామంటూ ప్రజలకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే మెడికల్ కాలేజీలపై సైతం అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కాలేజీలు వస్తే.. 180 సీట్లు అదనంగా వస్తాయని.. తద్వారా పేద వారికి మంచి వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారం చేపట్టిన ఈ 16 నెలల్లో చేసింది ప్రారంభం మాత్రమేనని.. చేయాల్సింది చాలా ఉందన్నారు. అయితే విధ్వంసాన్ని అధిగమించడం అంతా ఈజీ కాదని చెప్పారు. పిల్లల భవిష్యత్తుకి ఏఐ అవసరమని స్పష్టం చేశారు. విశాఖకి రూ. 90 వేల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని ఆయన ప్రకటించారు. అలాగే రూ.లక్ష కోట్లతో స్టీల్ ఫ్యాక్టరీ విశాఖకు రానుందని ప్రకటించారు. రాష్ట్రంలో నదుల అనుసంధానం చేస్తామని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం నదుల్లో నీరు పుష్కలంగా ఉందని.. ఈ నీటిని రెండు పంటలకి సాగునీరుగా అందిస్తున్నామన్నారు. మెప్మా, డ్వాక్రా ద్వారా లక్ష మందిని పారిశ్రామికవేత్తలని తయారు చేయాలని ప్రణాళిక రచిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

అయితే కూటమి పార్టీలని ఆశీర్వదించాలని ఎన్నికలకి ముందు తాను కోరానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తానేప్పుడు చూడని విధంగా నెల్లూరులో జరిగిన ఎన్నికల సభకి ప్రజలు భారీగా తరలి వచ్చారన్నారు. అదే చిత్తశుద్ధి, అంకితభావంతో తాను పని చేస్తున్నానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఒకప్పుడు ఇంటికి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలని భావించామని.. కానీ ప్రస్తుతం ఏ దేశంలో చూసినా మన ఐటీ ఉద్యోగులే ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరులో ముందుగానే దీపావళి వచ్చిందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చమత్కరించారు.

ఈ సందర్భంగా మహిళా వ్యాపారులతో సీఎం చంద్రబాబు నేరుగా మాట్లాడారు. దుకాణాలు పొందడంతోపాటు నూతన వ్యాపారాలు చేపట్టిన మహిళలు.. తమ ఆనందాన్ని సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు.

**ఎంపీ వేమిరెడ్డి కామెంట్స్...**

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ.. ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్‌కి రావడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నారు. మంత్రి నారాయణ ఎంతో చొరవతో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ని తీర్చిదిద్దారని తెలిపారు. మహిళలు దుకాణాలకి యజమానులు కావడం తమకు సంతోషం కలిగించిందని ఆయన పేర్కొన్నారు. ఈ స్మార్ట్ స్ట్రీట్ బజారులో వినియోగదారులకి ఏ వస్తువు కావాలన్నా ఇక్కడ లభ్యమయ్యే అవకాశాన్ని కల్పించారు. సోలార్ పవర్‌తో పని చేసే దీపాలు, సీసీ కెమెరాలు, రూఫ్ సిట్టింగ్‌తోపాటు వైఫైను ఏర్పాటు చేశారు.

# మోహన్ బాబు స్టోరీలో అదే నీతా

## కర్మ రిటర్న్స్

**తిరుపతి :** కర్మ రిటర్న్స్ అన్న సిద్ధాంతం సినీ నటుడు మోహన్‌బాబుకు అతికినట్టు సరిపోతుందన్న అభిప్రాయం బలపడుతోంది వివిధ వర్గాల్లో. బాబూ? మోహన్ బాబూ రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవయ్యా?. ఇక కాస్కో అని ఏపీ ప్రభుత్వ పెద్దలు కూడా సంకేతాలు పంపుతున్నట్టు అంచనా వేస్తున్నారు తాజా పరిస్థితుల్ని దగ్గరగా గమనిస్తున్న వాళ్ళు. ఇక అసలు విషయానికొస్తే?.. దాదాపు దశాబ్దానికి పైగా టీడీపీ అధినేత చంద్రబాబు, మోహన్ బాబు మధ్య మాటల్లేవ్. గతంలో తెలుగుదేశం పార్టీకి సొంత మనిషిలా ఉండే మోహన్ బాబు?ఆ తర్వాత రకరకాల కారణాలతో దూరమై చాలా కాలంగా పార్టీతో, చంద్రబాబుతో విభేదిస్తున్నారు. ఆ క్రమంలోనే? 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైసీపీకి జై కొట్టారాయన. అదే ఊపులో అప్పుడు సీఎం చంద్రబాబును గట్టిగా టార్గెట్ చేశారు.ఇంకా చెప్పాలంటేనాడు టీడీపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేశారన్నది ఎక్కువ మంది అభిప్రాయం. కానీ? వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీతో కూడా టచ్ మీ నాట్ అన్నట్లుగానే ఉన్నారు. అందుకు కారణాలు కూడా చాలానే ఉన్నాయట. తాను కోరుకున్న ఫ్యాన్ పార్టీ అధికారంలోకి రాగానే టీటీడీ ఛైర్మన్ లేదా రాజ్యసభ సీటు ఆశించారట మోహన్‌బాబు. ఆ రెండూ కాకున్నా? చివరికి ఫిలిం డెవలప్ మెంట్ బోర్డు ఛైర్మన్ పదవి అయినా కావాలని తెగ ఆరాటపడ్డారట అప్పట్లో. కానీ? నో యూజ్. ఏ పదవీ దక్కలేదు. పైగా అంతకు ముందు టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ బకాయిల కోసమైతే? తాను విద్యార్థులతో కలిసి రోడ్డెక్కారో? ఆ బకాయిల్ని కూడా పూర్తి స్థాయిలో ఇప్పించుకోలేక ఛీ ఇదా నా పరిస్థితి అంటూ చతికిలపడ్డారట పెదరాయుడు. జగన్ దగ్గర నా పరపతి అరచేతి మందాన ఉందని గొప్పలకు పోయిన మోహన్‌బాబుకు చివరికి తత్వం బోధపడి మెల్లిగా బీజేపీకి దగ్గరైనట్టు చెప్పుకుంటారు. తన విద్యా సంస్థలకు ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ విషయంలో 2019 ఎన్నికలకు ముందు మోహన్ బాబు చేసిన హంగామా అంతా ఇంతా కాదు.నాటి టీడీపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ?.విద్యార్థులతో కలిసి నడి రోడ్డు మీద కూర్చుని మోహన్‌బాబు చేసిన రచ్చ అంతా



ఇంతా కాదు. ఆ విషయాన్ని ఇప్పటికీ గుర్తు చేసుకుని ఫైరైపోతుంటారు తమ్ముళ్ళు. ఆ ఎపిసోడ్‌లో ప్రతిపక్షంగా వైసీపీ చేసిన హడావిడికంటే?మోహన్‌బాబే చాలా ఎక్కువ చేశారన్న అభిప్రాయం ఇప్పటికీ బలంగా ఉందట ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగుదేశం కేడర్‌లో. అందుకే ప్రస్తుతం ఆయన తమ మిత్రపక్షం బీజేపీకి దగ్గరైనా? సంబంధంలేని వ్యక్తిగానే చూస్తుంటారు. అదే సమయంలో మోహన్‌బాబు విషయంలో సీఎం చంద్రబాబు మెతక వైఖరి అవలంభిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసే టీడీపీ లీడర్స్‌కు కూడా కొదవ లేదు. చంద్రబాబు వైఖరి వల్లే? ఛాన్స్ దొరికినప్పుడల్లా మోహన్ బాబు టీడీపీ మీద విషం చిమ్ముతూ ఉంటారని బహిరంగంగానే విమర్శిస్తుంటారు తమ్ముళ్ళు. కానీ? అదంతా పాత లెక్క అని చెబుతున్నాయట తాజా పరిణామాలు. పెదరాయుడికి ఊహించని షాక్ ఇచ్చింది ఏపీ ప్రభుత్వం. ఇది చూసిన కొందరు టీడీపీ కార్యకర్తలు అవునా? నిజమా? అని ముక్కున వేలేసుకుంటుంటే? ఇంకొందరు మాత్రం ఓ అడుగు ముందుకేసి ఇప్పటిదాకా ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క అంటూ సినిమా డైలాగ్స్ చెప్పేస్తున్నారటగతంలో ఏ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ కోసం రోడ్డెక్కి చంద్రబాబు, టీడీపీ మీద పెద్ద ఎత్తున విమర్శలు చేశారో? అవే నిధులు, కాలేజ్ ఫీజుల మళ్ళింపు వ్యవహారంలో ఇప్పుడు మోహన్‌బాబు ఇరుక్కోవడం చూసి కర్మ రిటర్న్స్ అంటే ఇదేనంటూ కామెంట్స్ చేస్తున్నారు టీడీపీ కార్యకర్తలు. మోహన్‌బాబు యూనివర్శిటీలో తమ దగ్గర అడ్డసుడిగా డబ్బులు పిండుకుంటున్నారంటూ.. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదుతో విచారణకు ఆదేశించింది ఉన్నత విద్యామండలి. విచారణ తర్వాత కాలేజీ మూసివేత, 15 లక్షల రూపాయల ఫైన్ తో పాటు విద్యార్థుల నుంచి వసూలు చేసిన అదనపు సొమ్ము 26 కోట్ల రూపాయలను 15 రోజుల లోపు తిరిగి చెల్లించాలని చెప్పడం మోహన్‌బాబు ఊహించని షాకేనంటున్నారు. దీంతో అవాక్కయిన టీడీపీ కేడర్? ఇది నిజంగా మన ప్రభుత్వమేనా? అలాంటి చర్యలకు ఆదేశించింది నిజమేనా అంటూ తమను తాము గిల్లి చూసుకుంటున్నారట.కొద్దిమంది చిత్తూరు జిల్లా సీనియర్స్ అయితే? ఈ విషయంలో చంద్రబాబు ప్రమేయం పెద్దగా ఉండకపోవచ్చని, అంతకు మించి లోకేష్ పూనుకుని గట్టిగా వ్యవహరించి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. తప్పును తప్పు అని చెప్పడానికి కూడా భయపడాల్సిన అవసరం లేదని, లోకేష్ ఆదేశాలతోనే ఉన్నత విద్యా మండలి స్వేచ్ఛగా విచారణ జరిపి ఈ తరహాలో కఠిన నిర్ణయం తీసుకుందన్న అభిప్రాయం ఉంది సీనియర్స్‌లో. మోహన్ బాబు గతంలో ఎలా వ్యవహరించాడో? అందరికీ తెలుసు కాబట్టే?. లోకేష్ తండ్రిలా కాకుండా ?. ఛాన్స్ దొరికింది కాబట్టి ఓ ఆటాడేసుకుంటున్నారన్న చర్చ గట్టిగా జరుగుతోంది జిల్లాలోదానికి తోడు మోహన్ బాబు రెండో కుమారుడు మంచు మనోజ్ సైతం నేరుగా లోకేష్‌ను పలుమార్లు కలసి తనతో నాన్న, అన్న ఎలా వ్యవహరించారో వివరించారట. కారణాలు ఏవైనాగానీ?. మోహన్‌బాబు విషయంలో చంద్రబాబులాగా కాకుండా?. లోకేష్ గట్టిగా నిర్ణయాలు తీసుకున్నారంటూ? ఉమ్మడి చిత్తూరు టీడీపీ కేడర్ ఖుషీగా ఉన్నట్టు సమాచారం. ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా చర్చకు పెట్టేస్తున్నారు. మన్తో ఎంటర్‌టైన్‌మెంట్ మామూలుగా ఉండదు మరి అంటున్నారు టీడీపీ లీడర్స్. చినబాబు యాక్షన్‌కు పెదరాయుడు రియాక్షన్ ఎలా ఉంటుందోనని ఆసక్తిగా గమనిస్తున్నాయి రాజకీవర్గాలు.

# లీడర్లు సరే... కేడర్ సంగతేంటీ

**విజయవాడ :** ఇటీవలి రోజులలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు టీడీపీ , జనసేన పార్టీల మధ్య సంబంధాలపై చర్చనీయాంసంగా మారాయి. ముఖ్యంగా అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేసిన వ్యాఖ్యలు రెండు పార్టీల మధ్య స్వల్ప ఉద్రిక్తతకు దారి తీశాయి. ఈ సంఘటనలతో క్షేత్రస్థాయిలో ఉన్న నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం, సోషల్ మీడియాలో దూషణలకు దిగడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. అయితే ఈ ఉద్రిక్తతలు పైస్థాయిలో అంతగా ప్రభావం చూపలేదని చెప్పాలి.అయితే అగ్రనేతల స్థాయిలో మాత్రం సమన్వయం కొనసాగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం బాగాలేదని తెలుసుకుని ఆయన నివాసానికి వెళ్లి దాదాపు నలభై నిమిషాలు సమావేశం కావడం, చర్చలు జరపడం రెండు పార్టీల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని చూపించింది. దీంతో తాత్కాలికంగా ఉన్న ఉద్రిక్తతలు చల్లారినట్లు కనిపించాయి. పై స్థాయిలో ఇద్దరు నాయకులు పరస్పర గౌరవం, అవగాహనతో ముందుకు సాగుతున్నారు.విజయవాడ లో జరిగిన "ఆటో డ్రైవర్ల సేవలో" అనే కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇద్దరూ పాల్గొని ఒకే వేదికపై కనిపించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయకత్వాన్ని ప్రశంసించడం, ఆయన సారథ్యంలో రాష్ట్రం ముందుకు సాగుతోందని చెప్పడం కూడా రెండు పార్టీల మధ్య ఉన్న అనుబంధాన్ని బలపరిచింది. దీని ద్వారా అగ్ర నాయకుల మధ్య పెద్ద విభేదాలు లేవని స్పష్టమవుతోంది.అయితే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలకు మద్దతుగా నిలిచిన టీడీపీ నాయకులు, దానికి వ్యతిరేకంగా స్పందించిన



జనసేన నేతలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. చిరంజీవి పై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తప్పు అంటున్న జనసేన నాయకులు ఎక్కువగా ఉన్నారు. ఈ కారణంగా కొన్ని నియోజకవర్గాల్లో రెండు పార్టీల మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే నష్టం క్షేత్రస్థాయి నాయకులకే జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇక రాబోయే ఎన్నికల దృష్ట్యా రెండు పార్టీలూ తమ బలం పెంపుపై దృష్టి సారిస్తున్నాయి. జనసేన పార్టీ నూతన నాయకులను ముందుకు తెచ్చే ప్రయత్నంలో ఉండగా, టీడీపీ మాత్రం ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేయాలని చూస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఈ అంతర్గత విభేదాలు కొంతమంది స్థానిక నాయకులకు ఇబ్బందులు తెచ్చే అవకాశం ఉంది. అగ్ర నాయకులు పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్న సమయంలో, క్షేత్రస్థాయి నాయకులు కూడా అదే మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉంది. లేకపోతే పార్టీ బలహీనపడడమే కాకుండా, వారి రాజకీయ భవిష్యత్తుపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది.

## మహిళలకే తొలి ప్రాధాన్యత..

విజయవాడ

నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తక ఆవిష్కరణ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'నా పైన పుస్తక ప్రభావం ఎంతో ఉంది.. పుస్తక పఠనం ద్వారా ఎన్నో నేర్చుకున్నాను. నేను మారి పోయాను అని కమ్యూనిస్టులు అంటున్నారు... కానీ నేను ఎప్పుడూ ఒకే ఆలోచనతో ఉంటాను. కమ్యూనిస్టు చరిత్ర, భారతీయ చరిత్ర, విశ్వదర్శనం వంటి పుస్తకాలు ఒకే సమయంలో నేను చదివాను. నేను అన్ని అంశాలపై లోతుగా పరిశీలన చేస్తాను.. మంచి పుస్తకాల కోసం తపన పడతాను. ఒక్కో పుస్తకంలో రాసే జీవితం.. వాటిలో అంశాలు మనల్ని ప్రభావితం చేస్తాయి. లక్ష్మీముట్టేస్ పూరి రాసిన సూర్యుడిని కబళించింది అంటే.. ఎంతో శక్తి వంతులు అని అర్థం. హనుమంతుడే సూర్యుడిని కబళించేందుకు వెళ్లారు.. సాధించాలి అనుకుంటే.. సూర్యుడిని కూడా మింగేయగలవని అర్థం' అని చెప్పుకొచ్చారు. మామూలుగా మిస్టర్ అండ్ మిసెస్ అంటు న్నాం.. కానీ మన భారత సంస్కృతి ప్రకారం మహిళలకే తొలి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఓజీ అంటే ఏమిటి అని ఎలా చూశారో.. పుస్తకం టైటిల్ కూడా ఉత్సకతను రేకెత్తించేలా ఉందన్నారు. ఐఎఫ్ఎస్ చదువుకున్న లక్ష్మీ నుంచి ఇలాంటి పుస్తకం రావడం ఆశ్చర్యం కలిగించిందని తెలిపారు. స్వాంతంత్ర్య సంగ్రామ సమయంలో దీరోదాత్త వనిత మాలతి పోరాటాన్నిఈ పుస్తకంలో ప్రస్తావించారన్నారు. మనం పూజించేది దుర్గాదేవిని.. ప్రతి మహిళను తాను అలా దుర్గాదేవిగా చూస్తానని డిప్యూటీ సీఎం తెలిపారు.

**తల్లి, వదిన దగ్గర ఎన్నో నేర్చుకున్నా...**

లలితా త్రిపుర సుందరీ దేవిని ప్రార్థిస్తే.. మంచి జరుగుతుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. మన దేశంలో, మన సంస్కృతిలో అత్యున్నత గౌరవం స్త్రీకే ఇస్తామని చెప్పుకొచ్చారు. తాను జనసేన పెట్టినప్పుడు ఝాన్సీ వీర మహిళ అని మహిళా విభాగానికి పెట్టాలని నిర్ణయించానని తెలిపారు. సమాజంలో బలమైన మార్పు రావాలంటే మహిళల ద్వారానే సాధ్యం.. అందుకే వీర మహిళ విభాగం అని పెట్టానని వెల్లడించారు. 'నేడు మా అమ్మకు బాగోలేదు.. బెడ్ రెస్ట్‌లో ఉన్నారు. మాకు మా అమ్మ ఎంత అండగా నిలబడిందో మాకు తెలుసు. నాన్న బదిలీలు కారణంగా అనేక ప్రాంతాలకు వెళ్లినా.. కొత్త ప్రదేశంలో మా అమ్మ మాకు అనేక అంశాలు చెప్పేది. ఎవరికీ భయపడకు.. నిలబడు.. పది దెబ్బలు తిన్నా.. ఎదురు తిరిగి ఒక్క దెబ్బ కొట్టు అని మా అమ్మ చెప్పిన మాట ఇది. సగటు భారతీయ మహిళల ఆలోచనలు ఎప్పుడూ ఇలానే ఉంటాయి. అటువంటి తల్లి, మా వదిన దగ్గర నేను పెరిగి ఎన్నో నేర్చుకున్నాను' అంటూ గుర్తుచేసుకున్నారు.

పుస్తక పఠనం ద్వారా...

మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని తెలిపారు. ఉమెన్ ఎమ్‌పవర్‌మెంట్ అంటే.. ఉదాహరణ ఈ పుస్తకం రాసిన లక్ష్మీ అని వెల్లడించారు. ఈ పుస్తకం కూడా ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతుందనే నమ్మకం ఉందన్నారు. మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా ఈ పుస్తకం ఆవిష్కరింప చేయడం గౌరవమని భావించినట్లు తెలిపారు. మంత్రి సత్య కుమార్‌కు తెలుగు భాష, సాహిత్యంపై మంచి పట్టు ఉందని ఈరోజే తెలుసుకున్నానని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అందుబాటులోకి వచ్చినా.. పుస్తక పఠనం ద్వారా మరింత విజ్ఞానం వస్తుందనేది నిజమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, పలువురు సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

## విశాఖకు మహర్దశ..!



-మొదటిపేజీ తరువాయి

ల్యాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 3.6 ఎకరాల భూమిలో రూ.1500 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ ను సిఫీ అభివృద్ధి చేయనుంది.

వెయ్యి మందికి ఉద్యోగాలు..

ఈ డేటా సెంటర్లలో వెయ్యిమందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. నూతన కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ సదుపాయం వల్ల సముద్రపు కేబుల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తూ.. ఎడ్జ్ స్థాయిలో ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని విస్తరించే అవకాశం కల్పిస్తుంది. భారతదేశంతో పాటు ఆగ్నేయాసియాలోని సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, థాయ్ లాండ్ వంటి దేశాల మధ్య త్వరితగతిన డేటా ప్రాసెసింగ్ చేస్తూ విశాఖ సీఎల్ఎస్ వ్యూహాత్మక ల్యాండింగ్ పాయింట్ గా పనిచేస్తుంది.

## బాణసంచా తయారీలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి



-మొదటిపేజీ తరువాయి

ఒకదానికొకటి మరియు జనావాస ప్రాంతాల నుండి కనీసం 45 మీటర్ల సురక్షిత దూరంలో ఉండాలన్నారు. కర్మాగారాల్లో దూళి, దుమ్ము లేకుండా తగిన జాగ్రత్తలతో గృహ నిర్వాహక పద్ధతులను పాటించాలన్నారు. ఫ్యాక్టరీ లోపల ఎటువంటి ఫైర్ సంబంధిత మంటలు, ధూమపానం, అగ్గిపెట్టెలు, లైటర్లు మరియు మొబైల్ ఫోన్లు ఖచ్చితంగా నిషేధించబడ్డాయన్నారు. తయారీ కార్యకలాపాలు ఉదయం 7:30 నుండి సాయంత్రం 5:30 వరకు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించుకోవాలన్నారు. రసాయన మిక్సింగ్ వంటి ప్రమాదకర ప్రక్రియలను మానవ తప్పిదాలను తగ్గించడానికి ఆటోమేటిగా చేయాలన్నారు. పేలుడు పదార్థాలను నిర్వహించడానికి స్పార్కింగ్ కాని సాధనాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. ప్రతి కార్మికుడు వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించాలన్నారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిని, మద్యం సేవించిన వారిని ఫ్యాక్టరీలోకి అనుమతించ కూడదన్నారు. ఉద్యోగులకు భద్రతా విధానాలు, అత్యవసర ప్రతిస్పందనలపై సమగ్ర శిక్షణ ఇవ్వాలన్నారు. కార్మికులకు జీవిత బీమా, బీమా పాలసిని చేయాలన్నారు. ఫ్యాక్టరీలలో ఆటోమేటిక్ అగ్ని గుర్తింపు వ్యవస్థలు మరియు తగిన అగ్నిమాపక యంత్రాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. లైసెన్స్ పొందిన తయారీదారులు అందరూ మార్గదర్శకాలను పాటించాలని, తద్వారా సురక్షితమైన పని వాతావరణాన్ని ఏర్పరచి, ప్రజా భద్రతకు భరోసా ఇవ్వాలన్నారు. భద్రతా నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని డైరెక్టర్ జనరల్ పీవీ రమణ తెలియజేశారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేఖంగా ప్రజా ఉద్యమం

**కోటి సంతకాలతో కూటమి కుట్రలను తిప్పికొడతాం**
**కల్తీ లిక్కర్ కేసును సీబీఐచే విచారణ చేయించి, నిగ్గు తేల్చాలి**
**రాయచోటిలో జరిగిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**

**రాయచోటి అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేఖంగా ప్రజా ఉద్యమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపడుతోందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రాయఛోటిలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కలశాలల ప్రయివేటీకరణపైన ప్రజల ఆవేదనను, ఆక్రందనను రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వస్తున్న వ్యతిరేక తను సంతకాల రూపంలో చేర్చి వైఎస్ జగన్ ద్వారా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామం, వార్డు నందు పర్యటించి ప్రజలతో సంతకాలు సేకరించి, తమ పార్టీ కమిటీల నియామకాలను పూర్తిచేసుకుని, ప్రభుత్వంపైన పోరాటాలకుసిద్ధమయ్యామన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసాగిస్తుండడంపైన, మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణపైన, కల్తీ మద్యంపై పైన పోరాటాలు చేస్తున్నామన్నారు. నర్సీపట్నం జగన్మోహన్ రెడ్డి పర్యటనకు అనేక ఆటంకాలు సృష్టించినా 70 కిలోమీటర్ల వరకు లక్షల మంది ప్రజలు స్వాగతం పలికి ఉత్తరాంధ్ర దద్దరిల్లేవిధంగా ప్రజల ప్రేమాభి మానాలు చూపారన్నారు. చంద్రబాబు తన బినామీలకు మంచి చేయడం కోసం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో తీసుకొస్తున్నారని, నోటిఫికేషన్ జారీ చేసి, టెండర్ పక్రియ కూడా పూర్తి చేస్తున్నారని మండిపడ్డారు. 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చిన నాయకుడు ఒక్కడు లేడని, అది కేవలం వైఎస్ జగన్ కు మాత్రమే సాధ్యమైందన్నారు. ఐదు మెడికల్ కళాశాలను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేశారని, మిగిలిన 12 కళాశాలల నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయన్నారు. ఇక్కడ మెడికల్ విద్యను అభ్యసించలేక, మెడికల్ విద్య కోసం ఫిలిప్పైన్స్, రష్యా, ఉక్రెయిన్ తదితర దేశాలకు వెళ్లి కోట్లాది రూపాయలను ఖర్చు చేసుకుంటున్నారన్నారు. పులివెందుల తదితర మెడికల్ కళాశాలలకు ఎం సి ఐ అనుమతులు వచ్చినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవి వద్దు అని కేంద్రానికి లేఖ రాసారన్నారు.

### ఆరోగ్యశ్రీ నిర్వీర్యం

స్వతహాగా డాక్టర్ అయిన వై ఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టారన్నారు. వైద్యవిద్యను పూర్తి చేసిన వైయస్సార్ రూపాయికే వైద్యం అందించారు. వైయస్సార్ హెల్త్ కేర్ ట్రస్ట్ పెడితే అప్పట్లో రకాలుగా గగ్గోలు పెట్టారు. కానీ లక్షల మంది గుండె ఆపరేషన్లు, వివిధ లక్షలాది ఆపరేషన్లు చేయించుకుని ప్రాణాలతో ఉన్నారంటే అందుకు రాజశేఖర్ రెడ్డి కారణమని పేర్కొన్నారు. ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి కూడా ఆరోగ్యశ్రీని మరింత బలోపేతం చేసారని గుర్తు చేశారు. అయితే చంద్రబాబు ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసేందుకు రూ. 2,700 కోట్లు బకాయి పెట్టి దానికి కూడా ప్రైవేటీకరణ చేయబోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నేడు పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందక పోవడం వల్ల ఎంత బాధ పడుతున్నారో తెలుస్తోందన్నారు. చంద్రబాబు కార్పొరేట్ వారి కోసమే పని చేస్తారు, పేదలంటే నిర్లక్ష్యం పేదవాడికి మంచి జరగకూడదనే దురుద్దేశ్యం బాబుకు ఉందన్నారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసి, మెడికల్ విద్యను దూరం చేసి పేదలకు ఆరోగ్యం, విద్య అందకుండా చేస్తున్న చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పే రోజులు వస్తాయన్నారు. జగన్ హయాంలో చికిత్సలు,శస్త్ర చికిత్సలు పొందిన తరువాత ఇంటివద్ద విశ్రాంతి తీసుకునే సమయంలో వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరాద్వారా అందించే ఆర్థిక సహాయాన్ని కూటమి ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల లోవైఎస్ఆర్ కంటి వెలుగు పథకం క్రింద ఉచిత కంటి పరీక్షలు, కంటి అద్దాల పంపిణీ ని నిలబెట్టడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ వైద్యులు, ఎం ఎల్ హెచ్ పి ల సమస్యలను ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన ధ్వజమెత్తారు.

### కల్తీ మద్యం కేసును సిబిఐచే విచారణ చేయించాలని డిమాండ్

కల్తీ మద్యం వల్ల జగన్ హయాంలో ఏదేదో జరిగిపోయిందని ఆరోపించిన చంద్రబాబునిరూపణ చేయలేకపోయారు. ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా 70 రోజులకు పైగా నిర్బంధించారన్నారు. బెయిల్ పేపర్లో స్పష్టంగా మిథున్ రెడ్డికి క్లీన్ చిట్ ఇచ్చినా కూటమి నాయకులకు కనపడ లేదన్నారు. సీనియర్ అధికారులు ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలను నిర్బంధించి ఏ ఆధారాలు చూపించలేకపోయారని వారు కూడా బెయిల్ బయటికి వచ్చారని తెలిపారు. కూటమి నాయకులు ఆఫ్రికా నుంచి స్పిరిట్ ను తీసుకువచ్చి, పేగులు తెగిపోయేటువంటి స్పిరిట్ తో నకిలీ మద్యం తయారీని కుటీర పరిశ్రమలుగా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నెలకొల్పి పేద ప్రజలను దోచుకుంటున్నారని, పేదల ఆరోగ్యాన్ని బలి కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మొలకలచెరువు కల్తీ మద్యం తయారీ పరిశ్రమల్లో రోజుకు 3 వేల కేసులు తయారీ చేస్తూ, లక్ష ఇరవై వేల బాటిల్లు ములకలచెరువు నుంచి మద్యం, బెల్టు షాపులకు తరలించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకున్నారన్నారు. పది రూపాయలు ఖర్చు తో తయారీ చేసే నకిలీ లిక్కర్ మీద 100 రూపాయలు దండుకుంటున్నారని, ఈ విదంగా కోటి 20 లక్షల రూపాయలు ఒక్క రోజుకు దండుకుంటూ, నెలకు 40 నుంచి 50 కోట్లును కూటమి నాయకుల జేబుల్లోకి వెళుతో దన్నారు. నకిలీ మద్యం కేసు పై సిబిఐ విచారణ చేయాలని ఎంపీ మిథున్ రెడ్డి కేంద్రాన్ని కోరారని, సిబిఐ చే విచారణ చేయించి నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. అలాగే నకిలీ మద్యంపై చంద్రబాబు, లోకేష్, ఇతర మంత్రుల ప్రమేయంపై నిగ్గుతేల్చాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ, అంగల్లు,హోటల్స్, రోడ్ల ప్రక్కనే ఎక్కడ చూసినా బెల్ట్ షాపులు ను విచ్చలవిడిగా పెట్టడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ప్రజలు,పేదల సమస్యలపైన ప్రభుత్వం కృషి చేయక,నిజమైన రెవెన్యూ సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. తంబల్లపల్లెలో 22 (ఏ)క్రింద దళితుల భూములను రిజిస్టర్ చేసి ఇస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మహిళలు,పేదలను వదలడం



లేదువిద్యార్థులకు న్యాయం చెయ్యడం లేదు, ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, కల్తీ మద్యం వల్ల కుటుంబాలు నాశనం అవుతున్నాయని ధ్వజమెత్తారు. ప్రతి మహిళకు నెలకు రూ 1500 ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో మహిళలకు చేయూత,ఆసరా, ఈబిసి నేస్తం,కాపునేస్తం తదితర పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందేదని ,ఇప్పుడు ఆ పథకాలును అందివ్వడం లేదని ఆయన ధ్వజమెత్తారు.

### 16 నెలల పాలనపై చర్చకు సిద్ధమే

గతంలో వైయస్ జగన్ 16 నెలల కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమం, అభివృద్ధి, నేడు కూటమి ప్రభుత్వ 16 నెలల పాలనపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అలాగే ఈ 16 నెలల్లో కూటమి ప్రభుత్వం చేసిన అప్పులు, గత వైయస్సార్సీపి ప్రభుత్వం లో తెచ్చిన అప్పుల పైన కూడా చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కల్తీ మద్యంపై సీబీఐ తో విచారణ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. విచారణ రిపోర్టును ఆరు మాసాల తరువాతైన బయట పెట్టాలన్నారు. అధికార పార్టీ నాయకులు ఇతరులపై బురద జల్లడం మానాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వంపై అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లో జరిగిన మదనపల్లె ఫైల్స్ అగ్ని ప్రమాదం కేసులో పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పై అబండాలు వేశారని, హెలికాప్టర్ లో డిజిపి లు దిగారని ఇప్పటికీ వారిపై నిరూపంచలేక పోయారన్నారు. 22 ఏ దళితుల భూములను రిజిస్టర్ చేయిస్తుండడం అదీ కూటమి ప్రభుత్వ పనితీరని, ఇదీ మీ గొప్పదనం ,మీరూ నీతులూ మాట్లాడుతారా అని ఆయన ధ్వజమెత్తారు. జగన్ పర్యటనలుకు ఆంక్షలు పెట్టడం, అభిమాన నేతను చూసేందుకు వెళ్లిన వారిపై అక్రమ కేసులు పెట్టడాన్ని, కార్యకర్తలను వేధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేక రోడ్డున పడ్డారు.. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. రైతులు సంతోషంగా లేరన్నారు. టమోటో,చీనీ,బొప్పాయి, అరటి ఏ పంటలకూ గిట్టుబాటు ధరలూ లేక రైతులు రోడ్డున పడ్డారన్నారు. పేదలు,రైతులు, మహిళలు,విద్యార్థులు ఏ రంగం వారు కూటమి పాలనలో సంతోషంగా లేరన్నారు. కానీ కూటమి పెద్దలు ప్రజలకు అన్నీ చేసేసామని గొప్పలు చెప్పుకుంటూ, సెలబ్రేషన్స్ చేసుకుంటుండడం సిగ్గుగా ఉందన్నారు. వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్ ఏ పిలుపునిచ్చినా తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు సమిష్టి కృషితో కార్యక్రమాలను విజయవంతం చేస్తూ కూటమి ప్రభుత్వ మెడలు వంచుతామని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# న్యాయ వేదికపై ఓ మానవతా విప్లవం

డాక్టర్ రామ్ మనోహర్ లోహియా 1910 మార్చి 23న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఫైజాబాద్ జిల్లా, అక్బర్‌పూర్ గ్రామంలో జన్మించారు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన ఆయన చిన్ననాటి నుంచే సమాజంలో ఉన్న అసమానతలు, పేద ప్రజల కష్టాలు, అన్యాయ పరిస్థితులు ఆయన మనసును కదిలించాయి. సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేయాలన్న సంకల్పం చిన్నతనంలోనే ఆయనలో బలపడింది. విద్యాభ్యాసంలో అసాధారణ ప్రతిభ కనబరచిన లోహియా, భారత రాజకీయ, ఆర్థిక వ్యవస్థలపై లోతైన అవగాహన పెంపొందించుకున్నారు. జర్మనీలో ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పూర్తి చేసి, యూరోపియన్ సామాజిక సిద్ధాంతాలపై విశేష పట్టు సాధించారు. అక్కడి సామాజిక, ఆర్థిక చైతన్య ఉద్య మాల నుంచి ఆయనకు స్ఫూర్తి లభించి, దేశానికి ఒక ప్రగతిశీల నాయకుడిగా అవతరించడానికి దారితీసింది. లోహియా గారి రాజకీయ ప్రవేశం భారత స్వాతంత్ర్య ఉద్యమం ద్వారానే ఆరంభమైంది. 1930–40ల మధ్య గాంధీ సత్యాగ్రహాలు, నిరసనలు, జైలు పోరాటాల్లో ఆయన చురుకుగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉద్యమకారుడిగా ఆయన చూపిన ధైర్యం, త్యాగం విశేషమైనవి. భారత యువతలో రాజకీయ చైతన్యాన్ని రగిలించడం, స్వాతంత్ర్యం కోసం వారిని ప్రేరేపించడం ఆయన ప్రధాన ధ్యేయంగా మారింది. విదేశాల్లో నేర్చుకున్న సామాజిక ఆర్థిక సిద్ధాంతాలను భారతీయ పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేసి, పేదలు, రైతులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో కృషి చేశారు. స్వాతంత్ర్యం అనంతరం లోహియా గారు భారత రాజకీయ రంగంలో సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం, పేదల సంక్షేమం వంటి అంశాలను ముందుకు తెచ్చారు. నెహ్రూ ప్రభుత్వ విధానాలపై ఆయన గట్టి విమర్శలు చేశారు. ప్రజల సంక్షేమాన్ని కంటే ప్రభుత్వ వ్యవస్థల కేంద్రీకృత ఆలోచనలను ఆయన వ్యతిరేకించారు. సోషల్ ప్రోగ్రెసివ్ పార్టీ, తరువాత సోషలిస్ట్ పార్టీ స్థాపన ద్వారా రైతులు, కార్మికులు, వెనుకబడిన వర్గాలు, యువత హక్కుల పరిరక్షణకు గట్టి కదలికలు చేపట్టారు. లోహియా గారి నాయకత్వం సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలకు కొత్త దిశను చూపింది. లోహియా గారి రాజకీయ తత్వాలు ప్రజాస్వామ్యం, సామాజిక సమానత్వం, యువత చైతన్యం, ఆర్థిక న్యాయం అనే నాలుగు మూలస్తంభాలపై నిలిచాయి. కుల, లింగ, ఆర్థిక భేదాలను నిర్మూలించి, సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించాలన్నది ఆయన ప్రధాన ధ్యేయం. ప్రజాస్వామ్యం కేవలం ఓటు హక్కులో కాకుండా, ప్రజల పాలనా హక్కులో ప్రతిబింబించాలన్నది ఆయన విశ్వాసం. ఆయన రైతు, కార్మికుల జీవితాలను లోతుగా అర్థం చేసుకుని, వారి సమస్యలకు తక్షణ పరిష్కార మార్గాలను సూచించారు. ప్రజల్లో రాజకీయ అవగాహన, సామాజిక బాధ్యత కలగాలన్న



ఆలోచనతో జీవించారు. లోహియా గారి రాజకీయ జీవనంలో అనేక విశిష్ట ఘట్టాలు చోటుచేసుకున్నాయి. 1942–44 మధ్య స్వాతంత్ర్య పోరాటంలో బాంబే, లక్నో, అహ్మదాబాద్ ప్రాంతాల్లో యువత, రైతు ఉద్యమాలకు నాయకత్వం వహించారు. 1948–49లో సోషల్ యూత్ ఆర్గనైజేషన్‌ను స్థాపించి, యువతలో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని పెంపొందించారు. 1952–67 మధ్య లఖ్నో, బీహార్ ప్రాంతాల ప్రజాప్రతినిధిగా పార్లమెంట్‌లో పనిచేసి, పేదల, రైతుల, కార్మికుల హక్కుల రక్షణకు సంబంధించిన చట్టబిల్లులు ప్రవేశపెట్టారు. నెహ్రూ పాలనలోని ఆర్థిక విధానాలపై ఆయన చేసిన విప్లవాత్మక విమర్శలు, ప్రత్యామ్నాయ ఆర్థిక సూత్రాల ప్రతిపాదనలు భారత రాజకీయ చరిత్రలో ప్రగతిశీల మైలురాళ్లుగా నిలిచాయి. లోహియా గారి ప్రసంగాలు, వ్యాసాలు, రచనలు భారతీయ రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై లోతైన విశ్లేషణను అందించాయి. 1950%–%67 మధ్య ఆయన రూపొందించిన సామాజిక న్యాయ బిల్లులు, రైతు సంక్షేమ చట్టాలు, కార్మిక హక్కుల పరిరక్షణ చట్టాలు భారత రాజకీయ చరిత్రలో స్థిరమైన పునాది వేశాయి. ఆయన ప్రజలలో చైతన్యాన్ని రగిలించి, సామాజిక సమానత్వం వైపు దారి చూపిన గొప్ప మార్గదర్శకుడు. 1967 అక్టోబర్ 12న 57 ఏళ్ల వయసులో లోహియా గారు పరమపదించారు. ఆయన మరణం భారత రాజకీయ రంగానికి అపూర్వ నష్టం. అయినా ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు, జీవన విలువలు భారత ప్రజాస్వామ్య చైతన్యంలో నేటికీ సజీవంగా ఉన్నాయి. సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువలు, యువతలో చైతన్యం పెంపొందించడానికి ఆయన చేసిన కృషి భారత చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచింది. డాక్టర్ రామ్ మనోహర్ లోహియా జీవితం మనకు ఒక గొప్ప పాఠం. సమాజంలో అసమానతలను తొలగించి, ప్రజాస్వామ్యాన్ని ప్రజల జీవితాల్లోకి తీసుకురావాలన్న ఆకాంక్ష ఆయన సూత్రాల సారం. ఆర్థిక, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన త్యాగం, పోరాటం భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తాయి. ఆయన ఆలోచనలు నేటి భారత రాజకీయాలకు మార్గదర్శకంగా ఉండి, సమాజాన్ని సమానత్వం, న్యాయం, చైతన్య దిశలో నడిపిస్తాయి. లోహియా గారి జీవితం ఒక ఆదర్శం ‚ సామాజిక న్యాయానికి ప్రతీక, ప్రజాస్వామ్య చైతన్యానికి శాశ్వత దీప్తి.

## సంపాదకీయం

# మత్తులో యువత చిత్తు

విచక్షణ జ్ఞానం గల మనిషిని మాదకద్రవ్యాలు మృగంగా మార్చేస్తూ, ప్రజా ఆరోగ్యానికి, శాంతి భద్రతలకు ప్రథమ శత్రువులుగా పరిణమించాయి. గంజాయి, హెరాయిన్, కొకైన్, మెఫీడ్రిన్ వంటి పదార్థాలు నిత్యం ఏదో ఓ చోట పట్టుబడుతూనే ఉన్నాయి. అదే సమయంలో ఎన్నో రెట్లు ఎక్కువ పరిమాణంలో మత్తు పదార్థాలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరి వినియోగ దారుల చెంతకు చేరుతున్నాయి. విదేశాల నుంచి భారత్‌లోకి చొరబాట్ల ద్వారా ప్రవేశిస్తున్న ఈమత్తు పదార్థాలకు తోడు, స్థానిక పరిశ్రమల్లో గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న డ్రగ్ తయారీ దందాలు దేశ భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారాయి. ఇటీవల హైదరాబాద్‌లోని చర్లపల్లి ప్రాంతంలో పోలీసుల దాడిలో కోట్ల రూపాయల విలువైన మెఫీడ్రిన్ మత్తుమందు, ముడిసరుకులు స్వాధీనం కావడం ఈ వ్యవస్థీకృత నేరాల విస్తృతిని సూచిస్తోంది. గుజరాత్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో కూడా ఇలాగే రూ. 230 కోట్ల విలువైన డ్రగ్స్ ఉత్పత్తి సామగ్రి పట్టుబడింది. ఇవన్నీ ప్రాణాధార ఔషధాల ముసుగులో జరుగుతున్న నేర కార్యకలాపాలు. వీటిని సమూలంగా అరికట్టకపోతే దేశాన్ని అనారోగ్యం, అల్లకల్లోలం వైపు నెడతాయి. పాఠశాలల నుండి విశ్వవిద్యాలయాల వరకు, వృత్తి, సాంకేతిక విద్యాలయాల వరకు మత్తుమందుల ప్రభావం విస్తరిస్తోంది. యువతలో 'ఒత్తిడి' తగ్గించుకోవడం పేరుతో లేదా స్నేహితుల ప్రోత్సాహంతో డ్రగ్స్ వైపు అడుగులు వేస్తున్నారు. ఉన్నత విద్యావంతులు, డాక్టర్లు, ఇంజినీర్లు సైతం ఈ మాదక రక్కసి కబంధహస్తాల్లో చిక్కి విలవిల్లాడుతున్నారు. మత్తు అలవాటుతో మానసిక స్థైర్యం కోల్పోయి నేరాలకు పాల్పడడం, ఆత్మహత్యలు చేసుకోవడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. డ్రగ్స్ ట్రీట్మెంట్ క్లినిక్‌లకు వెళ్లేవారి సంఖ్య ఐదేండ్లలో పదమూడు వందల శాతం పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయి. ఇండోర్, ముంబై, చెన్నై, లక్నో వంటి నగరాల్లో ఈ మహమ్మారి విస్తరిస్తూ ఉంది. మన రాష్ట్రంలోనే మత్తు మార్కెట్ విలువ దాదాపు రూ.వెయ్యి కోట్లకు పైగా ఉందని అధికారులు చెబుతున్నారు. పట్టుబడుతున్న మత్తుమందులు మొత్తం వ్యాపారంలో పది శాతానికి కూడా చేరవు. స్థానికంగా ఉత్పత్తి అవుతున్న గంజాయి, లాటిన్ అమెరికా నుంచి చేరే హెరాయిన్, అలాగే ఔషధ కర్మాగారాల రూపంలో తయారవుతున్న రసాయన డ్రగ్స్ మార్కెట్లో సులభంగా లభ్యమవుతున్నాయి. ప్రస్తుతం నలభై నాలుగుకు పైగా రకాల మత్తు పదార్థాలు వినియోగంలో ఉన్నాయని అధికారుల అంచనా. ఇటీవల మహారాష్ట్ర పోలీసులు చర్లపల్లి పారిశ్రామికవాడలో రూ.పన్నెండు కోట్ల విలువైన మత్తు మందులు స్వాధీనం చేసుకోవడం, గత ఏడాది రూ. 139 కోట్లు, ఈ ఏడాది జూలై వరకు రూ. 68 కోట్ల విలువైన డ్రగ్స్ ఈగల్ అధికారులు పట్టుకోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి. పట్టణాలు, నగరాల ప్రతి మూలలో గంజాయి మత్తులో తేలుతున్న యువతను చూడడం ఇప్పుడు సాధారణ దృశ్యమైంది. హైదరాబాద్‌లో ఖరీదైన హెరాయిన్, కొకైన్ డ్రగ్స్‌తో పార్టీలు నిర్వహించడం 'ఫ్యాషన్'గా మారింది. ముఠాలు మొదట ఉచితంగా సరఫరా చేసి, తరువాత ఆ వ్యక్తులను అమ్మకందారులుగా మార్చే వ్యూహం అవలంబిస్తున్నాయి. ప్రభుత్వం కట్టడి చర్యలు ఫలితాలనివ్వడం లేదు. అధికారుల కన్నుగప్పి వ్యాపారం విస్తరిస్తూనే ఉంది. 2023లో ఈగల్ అధికారులు 104.75 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకోగా, 2024లో అది 336.56గ్రాములుగా పెరిగింది. అలానే హెరాయిన్ విషయంలో కూడా ఇదే ధోరణి 2023లో 419 గ్రాములు, 2024లో 2,160.67 గ్రాములు పట్టుబడ్డాయి. నిన్నటికి నిన్న వ్యాసం రాస్తుండగానే హైదరాబాద్‌లో నిషేధిత ఎఫి డ్రీన్ మత్తు పదార్థాన్ని భారీగా తయారు చేసి విక్రయించేందుకు సిద్ధమైన ముఠాను తెలంగాణ ఈగల్ (ఎలిటీ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్ ఫోర్స్‌మెంట్) పట్టుకుంది. 220 కిలోల ఎఫీడ్రిన్ ను స్వాధీనం చేసుకుంది. దీని విలువ దాదాపు రూ. 72 కోట్ల విలువ అంతర్జాతీయ మార్కెట్లో ఉంటుందని తెలుస్తోంది. ఈ పరిస్థితులు,గణాంకాలు భయంకర దిశను చూపుతున్నాయి. ఇలా ఊడలు దిగిన డ్రగ్స్ విషవ్యాపారాన్ని నిర్మూలించాలంటే? కేంద్రం అన్ని రాష్ట్రాలు కలిసికట్టుగా పని చేయాలి. దీనికి సంబంధించిన ముడి సరుకులు ఎక్కడినుంచి వస్తున్నాయి, ఏ ప్రాంతాల్లో మత్తు మందులను ఎలా తరలిస్తున్నారు? అనే అంశాలపై లోతుగా ఆరా తీయాలి. ఆ రవాణా వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేయాలి. దేశవ్యాప్తంగా అన్ని పారిశ్రామిక ల్యాబ్‌ల కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు గమనిస్తుండాలి. డ్రగ్స్ కేసులను పకడ్బందీగా దర్యాప్తు చేసేలా సిబ్బందికి తగిన శిక్షణ అందించాలి. దీని వెనుక అసలు సూత్రధారులను కటకటాల్లోకి నెట్టడం అత్యవసరం. వారికి వెంటనే కఠిన శిక్షలు పడాలంటే డ్రగ్స్ కేసుల విచారణ ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలి. నిర్లక్ష్యం వహిస్తే భావితరం ఇంకా బలహీనమై జాతి భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుంది. పాఠశాలలు, కళాశాలలు, సమాజ సంస్థలు డ్రగ్ అవగాహన కార్యక్రమాలను తరచుగా నిర్వహించి యువతను మేలుకొలపాలి. ప్రభుత్వం కఠిన చట్టాలతో పాటు పునరావాస కేంద్రాల ద్వారా మత్తుకు బానిసలైన వారికి సహాయం చేయాలి. ఇదే సమయంలో సమాజం కూడా నిర్లక్ష్యంగా ఉండకూడదు. ప్రతి పౌరుడు ఈ సమస్యపై బాధ్యతగా స్పందిస్తేనే రేపటి తరాన్ని రక్షించగలం.

# నరసింహారాజు గారిపల్లె లో ప్రజలు,కార్యకర్తలతో మమేకమైన





రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్,11 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లె మండలం దిన్నెపాడు గ్రామం నరసింహారాజుగారిపల్లెలో శనివారం ప్రజలు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలతో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మమేకమయ్యారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా, ప్రేమానురాగాలతో పేరుపేరునా పలకరించి వారి కష్టాలను తెలుసుకున్నారు.సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసుకుందామని ఆయన కార్యకర్తలను కోరారు. నామకరణం కార్యక్రమంలో... దిన్నెపాడు గ్రామం నరసింహారాజు గారిపల్లె లోసూరపురాజు మధుసూధన్ రాజు, దేవీ ల కుమారుడి నామకరణం కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు గజేంద్రా రెడ్డి, నరసరాజు, నాగరాజు, వెంకటరమణ రాజు,సుబ్బరాజు, విజయ రామరాజు, లక్ష్మిరాజు, వెంకటేశ్వర రాజు, శ్రీరామరాజు, పవన్,గుణ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమను దోచుకుంటున్న సెంచురీ ప్లేవుడ్ యాజమాన్యం

**బద్వేల్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు నియోజక వర్గం లోని గోపవరం మండలం ప్రాజెక్టు కాలనీల దగ్గర స్థాపించిన సెంచరి ప్లేవుడ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి కనీస వేతనం 26 వేలు అమలు చెసి కార్మికులను నిలువు దోపిడీకి గురి కాకుండా నియంత్రించాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్ర శేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆ పార్టీ బృందం ఆధ్వర్యంలో సెంచరీ ప్లేవుడ్ ఫ్యాక్టరిని పరిశీలించి అక్కడ వున్నా కార్మికుల స్థితి గతులు తెలుసు కోవడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సెంచరీ ప్లేవుడ్ ఫ్యాక్టరికి భూములు తీసుకునే తప్పుడు భూములు ఇచ్చే వారికి ప్రతి కుటింబంలో ఏదోకరక ఉద్యోగం ఇస్తామని మొదటి ప్రాధాన్యతగా స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఫ్యాక్టరీ ప్రారంభించిన తర్వాత ఈ ప్రాంత వాసులకు మొండి చేయి చూపించారని వారన్నారు స్థానికేతర రాష్ట్రాలు అయినా బీహార్, చతీస్ గడ్, ఒరిస్సా వంటి రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకు వచ్చి 12 గంటల పని చేయిస్తూ కార్మిక చట్టాల నిబంధనలకు విరుద్దంగా సెంచరి యాజమాన్యం వ్యవహారిస్తుందని వారన్నారు సెంచరి ఫ్యాక్టరికి స్థానికంగా వున్నా వనరులను వాడుకుంటూ ఇక్కడ వున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు అలాగే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి ప్రమాద బీమా కూడా కల్పించాలి అని ఏదైతే 26 వేల కనీసవేతన శ్రమ జీతాన్ని ఇవ్వాల్సిన యాజమాన్యం పదమూడు వేలు ఇస్తూ వాటిలోనే , కట్ చేస్తున్నారని కార్మికుల జీతం లో కాకుండా యాజమాన్యమే చెల్లించాలని వారన్నారు అదేవిదంగా.. సెంచరి ఫ్యాక్టరీ నిర్మాణం అయ్యి ఏళ్ళు గడుస్తున్నా నేటికీ బోనస్ కుడా ప్రకటించలేదని వారు అన్నారు.... ఏదైతే కార్మికుల శ్రమను దోచుకుంటు, తక్కువ వేతనాలు చెల్లెస్తున్నారో . అలాగే స్థానికులకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత స్థానికెతరులకు ఇస్తున్నారో, వాటన్నిటిని మార్చి, కనీస వేతనం 26 వేలు.. ఇచ్చి, స్థానికుల ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేసారు, అలాగే వెంటనే ప్రభుత్వం కలుగ చేసుకుని 8 గంటల పనిదినాన్ని కొనసాగించాలని లేని పక్షం లో కార్మికులతో.. పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తామని. వారు అన్నారు సెంచరీ యాజమాన్యం రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా అర్హత




ప్రతినిత్యంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమం లో జిల్లా కమిటి సభ్యులు బి, అనిల్ ఏరియా కమిటి సభ్యులు,జి, రామరాజు కె, బాబు, ఎం,విజయరావు, చంద్రపాల్, మహబూబ్ బాషా, పాండు, శంసుంన్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు సామాన్యులకు ఎండమావేనా

**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 11** ప్రజలు ఎన్నుకునే ప్రభుత్వాలు నాలుగు గోడల మధ్యలో పాలన చేస్తున్నట్టు కాకుండా పారదర్శకంగా చేస్తున్నట్టు ఉండాలి. పౌరులకు తెలియని స్థలమనేది ఉండకూడదు. రహస్య ప్రాంతాల్లో అవినీతి పెరిగిపోతుంది. అదే బహిరంగ ప్రదేశాల్లోనైతే నిర్మూలించబడుతుంది' అనిఅమెరికా మాజీ అధ్యక్షుడు ఉడ్రో విల్సన్ అన్నారు. మన దేశంలో సమాచార హక్కు చట్టం ( రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ -2005 ) అమలులోకి వచ్చి 2025 అక్టోబర్ 12వ తేదీ నాటికి ఇరవై ఏండ్లు అవుతుంది. దేశ ప్రజాస్వామ్య పునాదిని పటిష్టంగా ఉంచే కీలకమైన చట్టాల్లో ఇది ఒకటి. ఓటు హక్కు తర్వాత అంతటి ప్రాధాన్యత కూడా దీనికే ఉంది. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి రెండు దశాబ్దాలైన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నాయి. ఇన్నేండ్లైనా కానీ.. ఆర్టీఐ అమలు తీరు 'మేడి పండు చందం'గానే ఉంది. సమాచార పారదర్శకతపై ప్రభుత్వాలు, అధికారులు చెప్పే మాటలకు.. చేతల్లో పొంతనే లేదు. సమాచార హక్కు ద్వారా ఆఫీసుల్లో పాలన రికార్డుల వివరాలను పొందడానికి ఎన్నో సవాళ్లను, అడ్డంకులను, వైఫల్యాలను ఎదుర్కొం టున్నారు. దీనికి పాలకులు, అధికారుల నిర్లక్ష్యం, పొరపాట్లు, వ్యవస్థాగత లోపాలు వంటివే కారణాలుగా ఉన్నాయని చెప్పొచ్చు.

**దేశ చట్టాల్లో ఇదొక మైలురాయి**

రాజ్యాంగం తర్వాత అంతటి ప్రాముఖ్యత ఆర్టీఐకే దక్కింది. పార్లమెంట్ చేసిన చట్టాల్లో ఇదొక మైలురాయిగా నిలిచిపోయింది. అవినీతి నిర్మూలన, విధుల్లో బాధ్యతారాహిత్యాన్ని తగ్గించడంతోపాటు పారదర్శకతను పెంపొందించడం, సుపరిపాలనను అందించడం ఈ చట్టం ముఖ్య లక్ష్యాలుగా ఉన్నాయి. పంచాయతీ నుంచి ప్రధాని ఆఫీసు దాకా.. వివిధ స్థాయిల్లో జరిగే అవినీతిని బయటపెట్టడం, జవాబుదారీతనాన్ని పెంచడం, అభివృద్ధి, సంక్షేమాలపై తెలుసుకోవడం, ప్రభుత్వ రికార్డుల తనిఖీ ఆర్టీఐ సామాన్యులకు కల్పించిన ఒక ప్రధాన అస్త్రం కూడా. ఇది అమలులోకి వచ్చి ఇరవై ఏండ్లే అయినా.. దీనికి తొలి అడుగు పడినది దశాబ్దాల కిందటే అని చెప్పొచ్చు. 1976లో ఉత్తరప్రదేశ్? స్టేట్ వర్సెస్ రాజ్ నారాయణ్ కేసులో సుప్రీం కోర్టు తీర్పునిస్తూ.. ' ప్రజాప్రతినిధులు, అధికారులు తమ పని తీరుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు తప్పకుండా ఇవ్వాల్సిందే.! సమాచార హక్కు రాజ్యాంగ ప్రాథమిక హక్కుల్లో అంతర్భాగమని, స్వేచ్ఛ హక్కు 19(1)(ఏ)లో ఇమిడి ఉందని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు తర్వాతనే సమాచార హక్కు చట్టం రూపొందించుకోవాలనే ఆలోచన పాలకుల్లో వచ్చింది. అనంతరం 2005 నుంచి అమలులోకి వచ్చింది.

**ఎన్ని విజయాలో... అన్ని అడ్డంకులు**

రెండు దశాబ్దాల కాలంలో సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుదారులు సాధించిన విజయాలెన్నో ఉన్నాయి. ఇందుకు ఉదాహరణగా






.. 2జీ స్పెక్ట్రం కేటాయింపులు, కామన్వెల్త్ గేమ్స్, కోల్ గేట్ స్కామ్ అవినీతి గుట్టు బయట పెట్టడంలో ఆర్టీఐ కీలకంగా నిలిచింది. జాతీయ ఉపాధి హామీ పనుల సోషల్ ఆడిట్, రికార్డుల తనిఖీలో ఎంతో సమర్థవంతంగా వినియోగించుకునేలా దోహదపడింది. ఇక దరఖాస్తుదారులకు అడ్డంకులు కూడా చాలా ఎక్కువే. సమాచారం ఇచ్చేందుకు అధికారులు కావాలనే ఆలస్యం చేయడం, లేదా అసంపూర్తిగా ఇవ్వడం, లేదంటే దరఖాస్తులను తిరస్కరించే పరిస్థితులను నూటికి తొంభై శాతం మంది ఎదుర్కొంటుంటారు. అవినీతి బహిరంగ పరిచే ఆర్టీఐ కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడడం, దాడులు వంటివి చేస్తున్నారు. ఇప్పటివరకు వందల మంది కార్యకర్తలు హత్యకు గురయ్యారు. వేలమంది దాడులు ఎదుర్కొన్నారు. దేశంలో సామాన్యులు సమాచార హక్కును పొందడంలో ఎన్నో ఇబ్బందులు, అడ్డంకులను ఎదుర్కొంటున్నట్టు సర్వేలు తేల్చిచెబుతున్నాయి. 30 రోజుల గడువులోపు ఇవ్వాల్సిన సమాచారానికి నెలల, ఏండ్లకు ఏండ్లు ఎదురు చూడాల్సి పరిస్థితులు నెలకొన్నాయి. ఇందుకు ప్రభుత్వాలు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుండడం, పారదర్శకత పాటించకపోవడం కారణాలని సమాచార నిపుణులు సైతం పేర్కొంటున్నారు.

**అవగాహన కల్పించని ప్రభుత్వాలు**

దేశంలోని పౌరులకు ఆర్టీఐ ఒక శక్తిమంతమైన సాధనం అయినప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో సరిగా అవగాహన కల్పించడం లేదు. ప్రచారమూ చేయడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లోని చాలామందికి ఆర్టీఐ ఉందనేది కూడా తెలియదు. తద్వారా ఆఫీసుల్లో సమాచారాన్ని పొందే హక్కు సామాన్యులకు దక్కడం లేదు. పాఠశాల స్థాయి నుంచే సమాచార హక్కు ప్రాధానత్యపై అవగాహన పెంపొందించాలి. కేంద్ర, రాష్ట్రాల కమిషన్ల వెబ్?సైట్లు కూడా యూజర్ - ఫ్రెండ్లీగా లేవు. అప్లికేషన్ల ఫాలోఅప్, ఓటీపీల్లో లేట్, పేమెంట్ ఫెయిల్యూర్లు వంటి టెక్నికల్ ఇష్యూలు దరఖాస్తుదారులకు ఇబ్బందిగా మారాయి.

దరఖాస్తుదారులు కావలసిన సమాచారం పొందేందుకు నగదును చెల్లిస్తున్నా.. సమాచారం ఇవ్వకుండా.. చట్టాన్ని సరిగా అమలు చేయకుండా నీరుగార్చుతున్నారు. ఇలాంటివి కూడా చట్టాన్ని బలహీనం చేస్తూ.. పారదర్శకతకు విఘాతంగా మారాయి. ఆర్టీఐ కమిషన్లను బలోపేతం చేసి.. డిజిటల్ టెక్నాలజీని మెరుగు పరచాలని దరఖాస్తుదారులు, సమాచార నిపుణులు పేర్కొంటున్నారు. ఆర్టీఐ విజయవంతం అమలవ్వాలంటే కమిషన్లను క్రమానుగతంగా బలోపేతం చేస్తుండాలి. మౌలిక వసతులు కల్పిస్తుండాలి. దరఖాస్తులను, అప్పీళ్లను సకాలంలో పరిష్కరించాలి. ఇలా సమాచారం వేగంగా, స్పష్టంగా పొందినప్పుడే సామాన్యులు ప్రజాస్వామ్య వ్యవస్థలో చురుకుగా భాగస్వాములవుతారు. ఇలా చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉంది. ఆఫీసుల్లో సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రదర్శిస్తుంటే.. ప్రజలు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షిస్తారు. మెరుగైన సేవలను అందడంతోపాటు అధికారుల్లో పారదర్శకత కూడా **పెరుగుతుంది. అవినీతి తగ్గుతుంది. ఇలాంటి చర్యలు తీసుకున్నప్పుడే ప్రజాస్వామ్య విజయవంతానికి ఓటు హక్కు మాదిరిగానే సమాచార హక్కు తయారవుతుంది.**

**పేరుకుపోతున్న లక్షల దరఖాస్తులు**

దేశంలో కేంద్ర, రాష్ట్రాలకు వేర్వేరుగా సమాచార హక్కు కమిషన్లు ఉన్నప్పటికీ ఎవరూ.. చట్టాన్ని సరిగా అమలు చేయడం లేదు. కేంద్ర, రాష్ట్రాల్లోని కమిషన్లలో ఏటేటా లక్షల్లో దరఖాస్తులు పేరుకుపోతున్నాయి. అప్పీళ్లపైనా విచారణ వేగంగా, సరిగా జరగడంలేదు. ఆర్టీఐ కమిషన్ల నియామకాల్లోనూ రాజకీయ అధికార జోక్యం కూడా ఎక్కువే. సకాలంలో నియామకాలు చేయడం లేదు. కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నాయి. నిబద్ధత కలిగిన వ్యక్తులను నియమించడం లేదు. ఇలాంటి ఆరోపణలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎదుర్కొంటున్నాయి. ఇవి సందర్భానుసారం సామాజిక మాధ్యమాల్లోనూ చూస్తుంటాం కూడా. 2019లో సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 13, 16లను కేంద్ర ప్రభుత్వం సవరించి.. సమాచార కమిషనర్ల పదవీ కాలాన్ని నిర్ణయించే బాధ్యతను కట్టబెట్టుకుంది. కేంద్రం తీరుతో సమాచార కమిషనర్ల స్వతంత్రతకే ముప్పు తలెత్తిందని, సమాచార హక్కు చట్టం ఉనికి ప్రమాదమని సమాచార నిపుణుల నుంచి విమర్శలెన్నో వచ్చాయి. ఆర్టీఐ జబ్బుపడిన చట్టంగా మారిందని వ్యాఖ్యలు కూడా చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గుంతకల్లు మండల టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు



**గుంతకల్లు అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** మండలంలోని వెంకటం పల్లి గ్రామం శ్రీ శ్రీ శ్రీ పెద్ద కదిరప్ప స్వామి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న వివాహ శుభకార్యాములు ప్రత్యేక ఆహ్వానం మేరకు రామాంజనేయులు కుమారుడు డి కార్తీక్, డి లక్ష్మి మరియు వడ్డే రామాంజనేయు లు కుమారుడు బాలకృష్ణ, గౌతమి మరియు గుంతకల్లు పట్టణంలోని పరిటాల రవి కళ్యాణమండలంలో మురళి మరియు గౌతమి మరియు చిపికిరి గోపాల్ కుమార్తె వివాహానికి గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు ముక్కన్నగారి గుణశేఖర్, బండారు ఆనంద్, చిప్పగిరి ప్రతాప్, తలారి మస్తానప్ప, ఛాయాపురం చంద్ర, ప్రకాష్ రెడ్డి, కోడి శీన, మల్లికార్జున బండారు శివ, బెస్త శివశంకర్, తెలుగు యువత అధ్యక్షులు రమణ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జాయింట్ కమీషనర్ (ఎస్.టి.), నెల్లూరు వారి కార్యాలయం.




**అక్టోబర్ 11 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** నెల్లూరులోని మర్చంట్ అండ్ ట్రేడ్ అసోసియేషన్స్ వారు జీఎస్టీ రేట్లు తగ్గించిన ఎలక్ట్రానిక్ వస్తువుల ప్రదర్శన మరియు అమ్మకాలను " గ్రేట్ సింహపురి ఎలక్ట్రానిక్స్ ఫెస్టివల్" పేరుతో నెల్లూరులోని ఇందిరా భవన్‌లో 10-10-2025 మరియు 11-10-2025 తేదీల్లో నిర్వహించనున్నారు. " సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ " అనే నాలుగు వారాల అవగాహన శిబిరంలో భాగంగా, ఈ కార్యక్రమం అదే ప్రాంగణంలో 12-10-2025 నుండి 19-10-2025 వరకు కొనసాగుతూ " గ్రేట్ సింహపురి షాపింగ్ ఫెస్టివల్ " గా రూపాంతరం చెందుతుంది. ఈ సమయంలో ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు టూ వీలర్స్, ఇన్సూరెన్స్ ఉత్పత్తులు, పాల ఉత్పత్తులు వంటి ఇతర వస్తువులు కూడా అందుబాటులో ఉంటాయి. ఈ ఎగ్జిబిషన్ యొక్క ప్రధాన ఉద్దేశం ఏమిటంటే, జీఎస్టీ రేట్ల తగ్గింపు గురించి వినియోగదారులలో అవగాహన కల్పించడం మరియు తద్వారా వినియోగదారులకు లభించే వాస్తవ ప్రయోజనాలను వారికి తెలియజేయడం. కాబట్టి, ప్రజలందరూ ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి, వివిధ రకాల బ్రాండ్ల ఎలక్ట్రానిక్ వస్తువులను మరియు ఇతర వస్తువులను ఒకే వేదికపై చూసేందుకు మరియు కొనుగోలు చేసేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరడమైనది.

## సూరపురాజు మధుసూధన్ కుమారుడు

**నామకరణం కార్యక్రమంలో**

**మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి**

**గడికోట ప్రభాకర్ రెడ్డి**



**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 11,(ప్రజా జ్యోతి)** దిన్నెపాడు గ్రామం నరసింహారాజు గారిపల్లె లోసూరపురాజు మధుసూధన్ రాజు, దేవీ ల కుమారుడి నామకరణం కార్యక్రమంలో మోహన్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు గజేంద్రా రెడ్డి, ఎంపిటిసి సుబ్బారాయడు , కోనంపేట మాజీ సర్పంచ్ , ప్రసాద్ రెడ్డి, ఉప సర్పంచ్ షేక్ మహ్మద్ రఫీ,నరసరాజు, నాగరాజు,వెంకటరమణ రాజు,సుబ్బరాజు, విజయరామరాజు,లక్ష్మిరాజు,వెంకటేశ్వర రాజు, శ్రీరామరాజు,పవన్,గుణ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## విజయ గణపతి ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన వేమిరెడ్డి దంపతులు...!

**- దేవాలయాల నిర్మాణంతో సమాజంలో ధార్మిక చింతన పెరుగుతుంది....!**

**- గణనాథుడి అనుగ్రహంతో, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి...!**

**- వేమిరెడ్డి దంపతులకు వేదపండితుల ఆశీర్వచనాలు...!**



**నెల్లూరు బ్యూరో అక్టోబర్ 11(ప్రజా జ్యోతి న్యూస్)** నెల్లూరు నగరం జేమ్స్ గార్డన్ లో సుధా మాధవ్ మిత్రమండలి ఆధ్వర్యంలో తలపెట్టిన విజయ గణపతి ఆలయ నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. వేద పండితుల పవిత్ర మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించిన శంఖుస్థాపన కార్యక్రమంలో వేమిరెడ్డి దంపతులు ఆలయ పునాదికి తొలి ఇటుక వేశారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణంతో సమాజంలో ధార్మిక చింతన పెరుగుతుందని పేర్కొన్నారు. గణనాథుడి అనుగ్రహంతో, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్, డాక్టర్ పోకల రవి మరియు జనసేన నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డి మీడియా సమావేశం



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 11** ఉల్లి రైతు ఎదుర్కొంటున్న పరిస్థితి చూస్తే బాధేస్తుంది గౌరవంగా బతికే రైతుకు ఇన్ని కష్టాలు వస్తే ప్రభుత్వం ఎందుకు ఆదుకోలేదు అన్నది అర్థం కావడం లేదు. ఉల్లి రైతుల కష్టాలను తెలుసుకొని అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఎంపీ అవినాష్ రెడ్డి వైసీపీ నాయకులం కలెక్టర్ ను కలవడం జరిగింది. రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను రిప్రజెంటేషన్ రూపం లో ఫోటోలతో సహా సమర్పించాం. ఉల్లి రైతు ఎకరాకు 80 వేల నుండి లక్ష రూపాయల పెట్టుబడి పెట్టి అప్పు చేసి నిలువుల వదిలేసుకుంటున్న వైనం. రైతులకు అండగా ఉంటాం అవసరమైతే దేనికైనా సిద్ధం అన్న సంఘటన గురించి. మార్కెట్ కమిటీ చైర్మన్ రైతులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడామని వ్యాఖ్యానించడం మంచి పద్ధతి కాదు. ప్రభుత్వం మీద అధికారులు మీ చేతిలో ఉండి మీ మార్కెట్ కమిటీ లో బోర్డు కొనుగోలు చేస్తామని బోర్డు వేసుకున్నారా లేదా చెప్పాలి. రైతులు ఎంత ధయనియస్థితిలో ఉన్నారు అన్నది మిట్టమానుపల్లెలో పంటను వంకలో వదిలేసుకునే ఫోటోలే ఇందుకు సాక్ష్యం. అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న రైతుల పక్షమే.. దానికి నిదర్శనం గత ప్రభుత్వంలో క్వింటాలు ఉల్లి 5000 రూపాయలకు కొనుగోలు చేయడం. ఆరోజు అదే మార్కెట్ యార్డులో నేను ఉల్లి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాను. రైతులకు క్వింటాల్ 5వేల రూపాయలతో 5 కోట్ల రూపాయల డబ్బులు చెల్లించాం. కలెక్టర్ ని 1200 రూపాయలతో ఉండి ఎందుకు కొనుగోలు చేయలేదని ప్రశ్నిస్తే డొంక తిరుగుడుగా మాట్లాడుతున్నారు. కర్నూలు జిల్లా రైతులకు హెక్టారుకు 50 వేల రూపాయలు ఇస్తే కడప జిల్లా రైతులు ప్రభుత్వానికి కనబడలేదా. ప్రభుత్వం జీవో జారీ చేస్తే రాష్ట్రంలోని అందరూ ఉల్లి రైతులకు వర్తించాలి కడప జిల్లా రైతులను పక్షపాతంగా ఎందుకు చూస్తున్నారు. కడప జిల్లా రైతులకు కూడా హెక్టారుకు 50,000 ఇవ్వాలని కలెక్టర్ గారు ప్రతిపాదనలు పంపాముఅన్నారు. కర్నూలు జిల్లా నాయకులు రైతులకు పరిహారం తెచ్చుకున్నప్పుడు కడప జిల్లా నాయకుల కు చేతకాలేదా. కడప జిల్లా రైతులు ఏ పాపం చేసుకున్నారో నాకు అర్థం కావడం లేదు. గత మా ప్రభుత్వంలో రైతులకు ఏ సమస్య అయినా వచ్చిందా వస్తే వెంటనే పరిష్కారం చూపాము. నియోజకవర్గంలో 72 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ను ఏర్పాటు చేసి రైతు సమస్యలు తీర్చాం. రైతుల కోసం తెలుగు కాలనీలో వ్యవసాయ శాఖ పరిశోధన కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశాము. రైతులకు ఎరువు కావాలంటే 48 గంటల్లో అందించాం.. మా ప్రభుత్వంలో అన్ని రకాల రైతులను ఆదుకున్నాం. పసుపు వరి శనగ కంది పంటలను గిట్టుబాటు ధరకు కొన్నాం. ఈ ప్రభుత్వంలో కంటి తుడుపు చర్య గా మైదుకూరు నియోజకవర్గం లోని ఐదు మండలాలను కరువు మండలాలుగా పేర్కొన్నారు. కరువు మండలాలకు ప్రభుత్వం ద్వారా ఏ రకమైన ఆర్థిక సహాయమైనా అందించారా. మైదుకూరు నియోజకవర్గానికి దాదాపు 184 కోట్ల రూపాయలు ఇచ్చాము. ఏదైనా పంట నష్టం జరిగితే ఇన్పుట్ సబ్సిడీ కూడా ఏర్పాటు చేశాం.. అది కూడా 20 నుంచి 25 రోజుల్లో 18 కోట్ల రూపాయలు అందించాం. 103 కోట్ల రూపాయల ఇన్సూరెన్స్ కూడా మైదుకూరు నియోజకవర్గం రైతులకు అందించాం. ఏ పార్టీ చూడకుండా రైతులకు వారి అకౌంట్లో జమ చేశాం.. ఈ మూడు సంవత్సరాలు మా అవస్థలు ఇంతే అని రైతులు చెబుతున్నారు. కలెక్టర్ కి రాశాం త్వరలో వస్తుందని చెప్పారు వస్తే సంతోషం. ఒకవేళ ప్రభుత్వం కడప జిల్లా రైతుల మీద కచ్చ సాధింపుగా హెక్టార్కు 50,000 ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాము. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న అధికారపక్షంలో ఉన్న రైతు పక్షమే అని అండగా ఉంటాం.

# జగ్గంపేటలో ఇషా చిల్డ్రన్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ,





వరుపుల సత్య ప్రభ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** రాజమండ్రి రోడ్ లోని ఆంధ్ర బ్యాంకు పక్కన లక్ష్మీ గణపతి షాపింగ్ కాంప్లెక్స్ లో ఇషా చిల్డ్రన్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ ఎం ఆదిలక్ష్మి ఎంబిబిఎస్ ఎండి చిన్నపిల్లల విభాగం కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, డాక్టర్ ఎం ఉదయ్ కాంత్ ఎంబిబిఎస్ ఎండి చిన్నపిల్లల విభాగం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కాకినాడ వారి పర్యవేక్షణలో చిన్న పిల్లలకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వారు తెలియజేశారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి ఎన్ని గంటల వరకు ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణి బాబు, కొత్త కొండబాబు, దాసరి తమన్నా దొర, వీరం రెడ్డి కాశీ బాబు, చదరం చంటిబాబు, పాండ్రంగి రాంబాబు, సుంక విల్లి రాజు, య ర్ర బత్తుల గోవింద నాయుడు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రాయి సాయి, యల్లమిల్లి సీఎం, మరియు ప్రత్తిపాడు టిడిపి నాయుకులు యాళ్ల జగదీష్, యర్రాబత్తుల గోవిందు నాయుడు మంతిన శ్రీనివాస్ జువ్వేన తిరుపతి రావు మరియు శ్రీ సూర్య విద్యా సంస్థ అధినేత సత్యనారాయణ (వీరబాబు ) తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ అక్టోబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** దొర్నిపాడు మండలం డబ్ల్యూ.గోవిందిన్నె గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త రజక రామ పుల్లయ్య కుమారుడి వివాహానికి కోవెలకుంట్లలోని పేరా బిల్డింగ్స్ కళ్యాణ మండపంలో హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అఖిలప్రియ



**శిరివెళ్ల అక్టోబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు చెరుకుల వెంకటేశ్వర్ రెడ్డి కుమారుడి వివాహానికి నంద్యాల పట్టణంలోని ఎస్ ఎన్ ఫంక్షన్ హాల్లో హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆశీర్వదించడం జరిగింది.

## కామినేని పల్లెలో గ్రామ పరిశుభ్రత కోసం సొంత నిధులతో చెత్త బండి ఏర్పాటు



**శిరివెళ్ల అక్టోబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** గ్రామ సర్పంచ్ మేర్వ చిన్న నరసింహా రెడ్డి శిరివెళ్ళ మండలం కామినేని పల్లె గ్రామంలో పరిశు భ్రత కోసం సొంత నిధులతో తోపుడు బండ్లను శనివారం ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ మేర్వ చిన్న నరసింహారెడ్డి తెలిపారు. తోపుడు బండి ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో చెత్తాచెదారం లేకుండా చేసేందుకు వీలుంటుంది అని తెలిపారు. గతంలో ఉన్న పాత బండి పనికి రాకపోవడంతో నూతన తోపుడు బండిని తీసుకొని రావడం జరిగింది అని తెలియజేశారు. గ్రామ పరిశుభ్రత ముఖ్యమని పంచాయతీ నిధులు లేని కారణంగా సొంత నిధులతో తీసుకొని వచ్చానని గ్రామ సర్పంచ్ మేర్వ చిన్న నరసింహారెడ్డి తెలిపారు. గతంలో కూడా ఎన్నో సమస్యలను పరిష్కరిం చానని, ఇంకను గ్రామ సమస్యలను ఎవరైనా నా దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. గ్రామ పరిశుభ్రత కోసం సొంత నిధులతో చెత్త బండి ఏర్పాటు చేసిన కామినెనిపల్లి సర్పంచ్ ఎం.సి. నరసింహ రెడ్డి .

## టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలోర్లు పేలుడు పదార్థాల సీజ్





**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 11** ప్రొద్దుటూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల శ్రీనివాసనగర్ నందు రాబడిన సమాచారం మేరకు టూ టౌన్ సీఐ ఎస్సై ధనంజయుడు, సిబ్బంది మరియు పంచాయతీదారుల తోటి డోర్ నెంబర్ :7/3853 అను నెంబర్ గల ఒక ఇంటిలో అక్రమంగా ప్రేలుడు పదార్థములు కలిగి ఉన్నారని మరియు తయారు చేయుచున్నారనే సమాచారం మీద సదరు ఇంటిని సెర్చ్ వారెంట్ తోటి పెళ్లి పరిశీలించగా సదరు ఇంటి నివాసి యజమాని అయిన కలమల్ల నూర్జహాన్ మరియు ఆమె కుమారుడు షరీఫ్ సదరు ప్రేలుడు పదార్థములు బయట నుంచి తీసుకుని వచ్చి ఫైర్ క్రాకర్స్ అనగా టపాకులు చేయి నిమిత్తము సదరు ఇంటిలో భద్రపరిచి తయారు చేస్తుండగా వెళ్లి వాటిని పంచాయతీ దారుల సమక్షంలో సీజ్ చేయడమైనది. సదరు ఇద్దరు ముద్దాయిలు అక్రమంగా ఎటువంటి లైసెన్స్ లేకుండా పేలుడు పదార్థాలను కలిగి ఉండడం మరియు తయారు చేయడం చట్టరీత్యా నేరం కాబట్టి వారి పైన కేసు నమోదు చేసి చట్టరీత్యా వారి పైన తగిన చర్య తీసుకొనబడును. ఇందుమూలంగా ప్రొద్దుటూరు ప్రజలకు తెలియపరచడం ఏమనగా ఎవరైనా సరే ఎటువంటి లైసెన్సు లేకుండా నివాస ప్రాంతంలో అక్రమంగా పేలుడు పదార్థాలు సంబంధించినటువంటి టపాకులు గాని మందు గుండు సామాగ్రి గాని కలిగి ఉన్నట్లయితే అటువంటి సమాచారాన్ని మా ప్రొద్దుటూరు పోలీసులకు తెలియపరచగలరని కోరుతున్నాము. సదరు సమాచారం ఇచ్చినటువంటి వ్యక్తుల పేర్లు గాని చిరునామా గాని గోప్యంగా ఉంచబడుతుంది కాబట్టి ప్రజలందరూ దీనికి సహకరించవలసిందిగా కోరుచున్నాము.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వాసగిరి మణికంఠ



**గుంతకల్లు అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని జనసేన పార్టీ సీనియర్ నాయకుడు ఆటో రామకృష్ణ కుమారుడు హేమ సుందర్ వివాహ మహోత్సవా నికి గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ జనశ్రేణు లతో కలిసి వివాహానికి హాజరై జనసేన పార్టీ మూల సిద్ధాంతా లలో ఒకటైన పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం లో భాగంగా మొక్కను నూతన వధూవరులకు బహుకరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ మండల అధ్యక్షులు బండి శేఖర్,కురువ పురుషోత్తం, చిరంజీవి యువత అధ్యక్షులు పాండు కుమార్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కథల వీధి అంజి, సుబ్బయ్య మైనార్టీ నాయకులు దాదు, చికెన్ మధు,పామయ్య,అమర్,ఆటో కృష్ణ,శ్రీనివాసులు,రామకృష్ణ, మంజు,పర్వసూరి తదితరులు పాల్గొన్నారు.

## భైరవకోన లో ప్లాస్టిక్ పదార్థాలను నిషేధించాలి

– భక్తులు

**పొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 11** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రముఖ పుణ్యక్షేత్రాల అయినటువంటి తిరుమల తిరుపతి దేవస్థానము, శ్రీశైలం దేవస్థానము లలో పూర్తిగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ నిషేధించబడినది. అదేవిధంగా భైరవకోనలో కూడా ప్లాస్టిక్ నిషేధిస్తూ భైరవకోన అభివృద్ధి కమిటీ ఒక ప్రకటనలో తెలిపినది, దీనిని భక్తులు పరిగణలోకి తీసుకొని ఎలాంటి ప్లాస్టిక్ పదార్థాలు భైరవకోనకి తీసుకుపోకూడదని అభివృద్ధి కమిటీ తెలియజేసింది, ఒకవేళ ప్లాస్టిక్ ను భైరవకోనకి తీసుకువెళ్లాలని ప్రయత్నించిన ఫారెస్ట్ చెక్పోస్టుల వద్ద తనిఖీ నిర్వహించి మీరు తెచ్చుకున్న ప్లాస్టిక్ బాటిల్స్ మరియు ప్లాస్టిక్ సంబంధించినటువంటి పదార్థాలను చెక్పోస్ట్ వద్ద తనిఖీ చేసి అధికారులు స్వాధీనం చేసుకుంటారు కాబట్టి భైరవకోనకు వెళ్లే భక్తులందరూ ప్లాస్టిక్ పదార్థాలను ప్లాస్టిక్ బాటిల్స్ ను వగేరా పదార్థాలను భైరవకోనకి తీసుకు పోకుండా ప్లాస్టిక్ బదులు వేరే ఇతర ఉపకరణాలు తీసుకుపోవాలని ఆలయ అభివృద్ధి కమిటీ భక్తులకు విజ్ఞప్తి చేస్తుంది..

## కడప ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం అర్జీలు స్వీకరణ



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 11** కడప ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజలు తమ సమస్యలను తెలియజేయగా, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి మరియు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వెంటనే స్పందించిన వారు, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి సూచనలు జారీ చేశారు. ప్రజల అభ్యర్థనలు ఆలస్యం కాకుండా పరిష్కారం కానట్లుగా చూడాలని అధికారులకు ఆదేశించారు.

## 13 వ తారికు బారి ర్యాలీ, ధర్నా ను విజయవంతం చేయండి




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** కుడేరు సిఐ రాజు అరాచకాలకు వ్యతిరేకంగా అనంతపురం జిల్లా కేంద్రం లో జరిగే ర్యాలీ నీ కుడేరు మండల లో అన్ని గ్రామ పంచాయతీలు ప్రజలు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుడేరు మండల నాయకులు ఎంపీపీ నారాయణ రెడ్డి,మండల కన్వీనర్ రామచంద్రా రెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు, యువజన విభాగం అధ్యక్షుడు కేశన్న వైస్ ఎంపీపీ దేవ,జెల్లిపల్లి దేవేంద్ర, అనుబంధ సంఘాల నాయకులు తెలిపారు.

# భూ కబ్జా చేసేందుకు వీలు లేకపోవడంతో వైసిపి నాయకులు డ్రామాలు మొదలుపెట్టారు.

**అక్టోబర్ 11 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** వైసీపీ లీడర్లమని చెప్పుకొని కబ్జాదారులు, అవినీతిపరులు మాట్లాడుతున్నారు. ఏటువంటి తోపు తురుమ్ ఖాన్ లు వచ్చినా అడ్డుకుంటాం. చైర్మన్ అయినప్పటి నుండి అబ్దుల్ అజీజ్ వక్ఫ్ ఆస్తుల సంరక్షణకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 18 ప్రదేశాల్లో సర్వే నిర్వహించి ప్రహరీ గోడ నిర్మాణం చేసేందుకు ప్రక్రియ ప్రారంభించారు. నెల్లూరులో పలుచోట్ల వక్ఫ్ ఆస్తుల సర్వే జరుగుతుంది. ఏ చైర్మన్ విధంగా చారిత్రాత్మక పనులు చేస్తున్న అబ్దుల్ అజీజ్ కు సలాం. వక్ఫ్ ఆస్తులు కాపాడేందుకు గత వైసిపి ప్రభుత్వం ఒక్క గోడ కూడా కట్టలేదు. వైసిపి అవినీతిపరుల డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు ప్రజలకు అన్ని వాస్తవాలు తెలుసు. రాంనగర్ వక్ఫ్ బోర్డ్ స్థలాన్ని పోరాటం చేసి కాపాడిన ఘనత అబ్దుల్ అజీజ్ ది. నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.

**టీడీపీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాఫర్ షరీఫ్ మాట్లాడుతూ...**

13.3 ఎకరాల వక్ఫ్ స్థలం ఆక్రమణకు గురవుతున్న విషయాన్ని చైర్మన్ అబ్దుల్ అజీజ్ దృష్టికి తీసుకెళ్తే రెవిన్యూ, వక్ఫ్ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించారని తెలిపారు. సర్వే అనంతరం స్థలంలో జంగిల్ క్లియర్ చేసి గుంటలు పూడ్చి ప్రహరీ గోడ నిర్మించేందుకు ప్రక్రియ ప్రారంభించారని తెలిపారు. ఇది కేవలం నెల్లూరులో మాత్రమే జరగడం లేదని రాష్ట్రవ్యాప్తంగా వక్ఫ్ స్థలాల్లో సర్వేలు నిర్వహించి ప్రహరీ గోడలు నిర్మిస్తున్నారని తెలిపారు. అబ్దుల్ అజీజ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అయినప్పటి నుండి వక్ఫ్ ఆస్తుల సంరక్షణకు ముస్లిం సమాజ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా 1120 ఎకరాల వక్ఫ్ స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ముస్లిం సమాజం బాగుపడుతుంది అన్న అక్కసుతో వైసిపి నేతలు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతు న్నారని అన్నారు. వైసీపీ నేతల డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ప్రజలకు వాస్తవాలు అన్ని తెలుసని ఆ స్థలంలో ఏం జరుగుతుందో ఏం చేస్తున్నారో ప్రజలకు ఒక అవగాహన ఉందని తెలిపారు. 13 ఎకరాల స్థలంలో ఎటువంటి లీజు ప్రక్రియ ప్రారంభం కాలేదని కేవలం కాంపౌండ్ నిర్మాణం మాత్రమే జరుగుతుందని తెలిపారు అలాగే పొట్టేపాలెం లోని 5 ఎకరాలు కాపు భవన్ వెనుక ఉన్న వక్ఫ్ సరస్వతి నగర్ల లో కూడా సర్వే జరుగుతుందని తెలిపారు. వైసీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా అవగాహన రాహిత్యం తో మాట్లాడుతున్నారని, వక్ఫ్ ఆస్తుల సంరక్షణకు నిరంతరం కష్టపడుతున్న అబ్దుల్ అజీజ్ కు హ్యాట్సాఫ్ అని అన్నారు.




**టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ మాట్లాడుతూ...**

వక్ఫ్ ఆస్తిని కాపాడాలన్న ఉద్దేశంతో జామియా మసీదులో నిధులు లేకపోయినా వక్ఫ్ బోర్డ్ కామన్ ఫండ్ నుంచి దాని అభివృద్ధికి చర్యలు చేపట్టారని తెలిపారు. వక్ఫ్ స్థలం అన్యాక్రాంతం కాకుండా రెండు కంచెలు వేయబోతున్నారని, ఒక కంచె ఆస్తిని సంరక్షించడానికి మరొకంచ వైసిపి వైసీపీ కబ్జాదారులు ఆంబోతుల నుంచి కాపాడేందుకు అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 15 వక్ఫ్ ఆస్తులకు సర్వే నిర్వహించి వాటికి ప్రహరీ గోడ నిర్మించబోతున్నారని తెలిపారు. వక్ఫ్ బోర్డులో ఆదాయాన్ని పెంచి ముస్లిం సమాజ అభివృద్ధికి తోడ్పడాలని చైర్మన్ అబ్దుల్ అజీజ్ సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. గతంలో ఏ చైర్మన్ చేయని విధంగా ఎన్నో చారిత్రాత్మక పనులు అబ్దుల్ అజీజ్ చేస్తున్నారు అని తెలిపారు. అబ్దుల్ అజీజ్ స్థలం ఆక్రమణకు గురవకుండా కాపాడటంతో వారి నోటి దగ్గర నుంచి తీసేసారన్న అక్కసుతో వీర సైనికుల లా ఫీల్ అవుతున్న వైసీపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో వక్ఫ్ ఆస్తిని రక్షించేందుకు ఒక గోడ కట్టిన పాపాన పోలేదని విమర్శించారు. డి మార్ట్ స్థలం అమ్మేశారని మాట్లాడుతున్న వ్యక్తి వాస్తవాలు తెలుసుకోవాలని 1995లో మాగుంట లేఔట్ పుట్టిందని 2014లో అబ్దుల్ అసిస్ రాజకీయ ప్రస్థానం మొదలైందని అన్నారు. నాడు మేయర్ గా అబ్దుల్ అజీజ్ ఉన్నప్పుడు వివాద స్థలంలో సైన్స్ పార్క్ కట్టడం సమంజసం కాదని ఆపేసారని, వైసిపి ప్రభుత్వ హయాంలో అదే సైన్స్ పార్కుకు వైసిపి నాయకులు ఆమోదం తెలిపారని అన్నారు. రాంనగర్ లో ఉన్న ఆస్తిని పోరాటం చేసి కాపాడిన ఘనత అబ్దుల్ అజీజ్ ది అని అన్నారు. డిప్యూటీ మేయర్ గా ఉండే సైన్స్ పార్క్ ఆపేందుకు ఎటువంటి ప్రయత్నం చేయని దౌర్భాగ్యులు ఈరోజు ఆయన గురించి మాట్లాడటం దౌర్భాగ్యం అని అన్నారు. చంద్రబాబు సహకారంతో అబ్దుల్ అజీజ్ నాయకత్వం లో వర్క్ ఫాస్ట్ లను కాపాడుకుంటామని, ముస్లిం సమాజానికి చేయాల్సిన మంచి పనులు కూటమి ప్రభుత్వం తప్పక చేస్తుందని అన్నారు. ఎటువంటి తోపు తురుంఖాన్లు ఎదురు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. షాది మందిల్ కు కమిటీ వేయాల్సి వస్తే పార్టీ వ్యక్తులను కమిటీలో వేయలేదని వివిధ జమాత్ మనుషులను కలిపి కమిటీగా వేసిన ఘనత అబ్దుల్ అజీజ్ ది అని అన్నారు. వక్ఫ్ ఆస్తులను రక్షిస్తున్న అబ్దుల్ అజీజ్ కు ముస్లిం సామాజిక వర్గం తరఫున సలాం చేస్తున్నామని అన్నారు.

**టీడీపీ మైనార్టీ నేత కాలేషా మాట్లాడుతూ...**

వైసీపీ లీడర్లమని చెప్పుకుంటూ గతంలో వీరు చేసిన కబ్జాలు అవినీతిలో ప్రజలందరికీ తెలుసని, అదే అవినీతి కబ్జాలు కొనసాగించాలనుకుంటున్న వీరికి అడ్డుకట్ట వేయటంతో డ్రామాలు మొదలు పెట్టారని అన్నారు. ఏ రోజు ముస్లిం సామాజిక వర్గానికి ఉపయోగపడిన వారు ఈరోజు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ప్రజలు కూడా అన్నిటిని గమనిస్తున్నారని భూకబ్జాదారులను అడ్డుకొని తీరుతామని అన్నారు. మీడియా సమావేశంలో నౌషాద్, ఇక్బాల్, పాషా మొహిదీన్, జాఫర్, ఉస్మాన్, మౌలానా అజీజ్, రబ్బాని, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## కావలి రూరల్ మండలం రుద్రకోట వద్ద రైల్వే ఉద్యోగి సూర్యనారాయణ మృతదేహం లభ్యం



**అక్టోబర్ 11 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వ్యక్తి రైల్వే గూడ్స్ గార్డుగా గుర్తింపు... మృతుడు ప్రకాశం జిల్లా కరువాదికి చెందిన బి. సూర్యనారాయణ (36) గా నిర్ధారణ. బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో గూడ్స్ గార్డుగా పనిచేస్తున్న సూర్యనారాయణ. విధులకు హాజరయ్యేందుకు కరువాది నుంచి ద్విచక్ర వాహనంపై బిట్రగుంటకు వస్తుండగా మార్గమధ్యంలో దుర్మరణం. రుద్రకోట పాలిటెక్నిక్ కాలేజీ వద్ద జాతీయ రహదారికి 30 మీటర్ దూరంలో ఉన్న కాలువలో మృతదేహం లభ్యం కావడంతో పలు అనుమానాలు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలింపు

## నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై కల్వర్టు ను ఢీ కొట్టిన కారు, తండ్రి రెండేళ్ల కుమార్తె మృతి



**అక్టోబర్ 11 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** నెల్లూరుకు చెందిన జలసత్రం వేమయ్య,అతని రెండేళ్ల కూతురు సహస్ర మృతి నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలంలోని కరటంపాడు ఎస్టి కాలనీ సమీపంలో నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది.. నెల్లూరు బీవినగర్ నుండి బద్వేల్ కు ఓ శుభ కార్యక్రమానికి హాజరయ్యేందుకు భార్య పిల్లలు తో వెళుతున్న జలసత్రం వేమయ్య కారు నడుపుతూ అదుపు తప్పి కల్వర్టను ఢీ కొట్టాడు,ఈ ప్రమాదం లో వేమయ్య అక్కడికక్కడే మృతి చెందగా సహస్ర అనే రెండు సంవత్సరాల చిన్నారి ఆసుపత్రి కి తరలిస్తుండాగా మృతి చెందింది,భార్య మౌనిక పరిస్తితి విషమంగా ఉండగా కుమారుడు యశ్వంత్ కు గాయాలయ్యాయి.

## రంగనాయుడుపల్లి విశ్రాంత సీనియర్ పాత్రికేయుడు మృతి....

**..సంతాపం తెలిపిన పలువురు వైసీపీ, కూటమి నాయకులు, పాత్రికేయులు....**



**సీతారామపురం అక్టోబర్ 11(ప్రజా జ్యోతి న్యూస్ )** మండలం రంగనాయుడుపల్లి గ్రామానికి చెందిన విశ్రాంతి సీనియర్ పాత్రికేయుడు తురక రమణయ్య(51) శనివారం హఠాత్తుగా మరణించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. వైసీపీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ బసిరెడ్డి కృష్ణారెడ్డి మరియు మండల టీడీపీ మాజీ కన్వీనర్ ముత్తంశెట్టి చెన్నకేశవులు, యూటీఎఫ్ నాయకులు ఎడమ తిరుపతయ్య, పలువురు పాత్రికేయులు , కూటమి నేతలు పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన లేని లోటు తీరనిదని పలువురు వ్యాఖ్యానించారు.ఎవరితో వివేదాలు, విమర్శలు లేని వ్యక్తి, అందరికీ ఆప్తుడనీ కితాబు పలికారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## బరిలో దిగితే పథకమే- స్కేటింగ్లో సత్తా చాటిన సారా ఇర్ఫాన్

మూడు సిల్వర్ మెడల్స్ తో మెరిసిన ప్రొద్దుటూరు ఆణిముత్యం




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 11** ఆ చిన్నారి వయసు పదేళ్లు పట్టుదల ఏకాగ్రత అలుపెరుగని సాధన లక్ష్యంపై గురి పెడితే పథకాల పంట పండాల్సిందే కడప నగరంలోన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎడిఫై ఇంగ్లీష్ మీడియం ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన స్కేటింగ్ పోటీల్లో ప్రొద్దుటూరుకు చెందిన ఆణిముత్యం సారా ఇర్ఫాన్ మూడు సిల్వర్ మెడల్స్ లను ఏకకాలంలో సాధించి తన సత్తాను చాటింది. ఈ విజయాలతో స్టేట్ లెవెల్ పోటీలకు ఎంపిక అయ్యింది సారా. రాష్ట్ర స్థాయి పోటీలు విశాఖపట్నంలో జరుగుతాయని నిర్వాహకులు తెలియచేసారు. స్కేటింగ్ పోటీల నిర్వాహకుల వివరాల మేరకు శనివారం ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కడప నగరంలోని ఎడిఫై ఇంగ్లీష్ మీడియం ఇంటర్నేషనల్ పాఠశాలలో స్కేటింగ్ పోటీలను నిర్వహించారు ఇందులో పొద్దుటూరుకు చెందిన పదేళ్ల చిన్నారి సారా ఇర్ఫాన్ అండర్ 14 ఇన్ లైన్ విభాగంలో రింగ్-3, రింగ్-4, రోడ్డు-1 కేటగిరీలలో ప్రతిభను చాటి ప్రేక్షకులను అబ్బురపరిచింది. చిన్నారి కనబరిచిన ప్రతిభకు మూడు సిల్వర్ మెడల్స్ అందాయి పిల్లల ఆసక్తిని గుర్తించి బాల్యంలోనే వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సాధిస్తారన మరోసారి నిరూపించింది. ఈ చిన్నారి కనబరిచిన ప్రతిభకు గేమ్స్ ఆర్గనైజేషన్ నిర్వాహకులకు పాఠశాల యాజమాన్యంకు తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా సారా ఇర్ఫాన్ మాట్లాడుతూ జిల్లా రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలలో పాల్గొని విజయాలు సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సారా తండ్రి గారైన ఇర్ఫాన్ బాషా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియచేసారు. అలాగే కోచ్ నాగేశ్వర రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కోటపాడు గ్రామ సచివాలయ సిబ్బంది



**శిరివెళ్ల అక్టోబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ల మండల ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీర్ రుద్రవరం మండలం శ్రీరంగాపురం వాస్తవ్యులు ఎం త్రిలింగేశ్వర రెడ్డి ప్రియాంక దంపతుల వివాహం అత్యంత వైభవంగా జరిగింది.నంద్యాల పట్టణంలోని రైతు నగరం సమీపంలో ఉన్న యాతం జయచంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో శనివారం మంగళ వాయిద్యాలు వేద మంత్రాల మధ్య జరిగిన వివాహ వేడుకలకు అధికారులు, రాజకీయ, నాయకులు, బంధువులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. త్రిలింగేశ్వర రెడ్డిది రుద్రవరం మండలం శ్రీరంగాపురం గ్రామం ప్రియాంక స్వగ్రామం చెన్నూరు కావడం ఇద్దరిదీ శిరివెళ్ల రుద్రవరం సమీప మండలాల పరిధిలోని గ్రామాలు కావడంతో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వైసీపీ నేత భూమా కిషోర్ రెడ్డి నంద్యాల ఎమ్మెల్యే మరియు రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫారూఖ్ తదితర విఐపి లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నూతన వధూవరులను ప్రత్యేకంగా సిరివెళ్ల మండలంలోని కోటపాడు గ్రామపంచాయతీ అధికారులు తదితరులు ఆశీర్వదించారు. ఫంక్షన్ హాల్ను విద్యుత్ బల్బుల కాంతులతో పలు రకాలైన డిజన్లతో ఏర్పాటు చేసి,వివాహ వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ఆహ్వానం పలుకుతూ, పలు రకాల వంటకాలతో మంచి ఆతిథ్యం కల్పించారు.. నూతన వధూవరులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో భోగభాగ్యాలతో పిల్లాపాపలతో ఆదర్శ దంపతులుగా జీవించాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తూ అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ1 లక్ష116 విరాళం.



**రుద్రవరం అక్టోబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు రూ 1 లక్ష 116 విరాళం అందజేశారు. శనివారం ఆలయ చైర్మన్ సింగతల మధుసూదన రెడ్డి మాట్లాడుతూ రుద్రవరం మండలం కొండమాయపల్లె పంచాయతీ వెలగలపల్లి పొలిమేరలో వెలిసినటువంటి శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి నంద్యాల పట్టణ వాస్తవ్యులు రాజారావు వసంత సుందరి దంపతులు రూ1 లక్ష 116 అక్షరాల ఒక్క లక్ష 116 రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉపాధ్యక్షులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, కోశాధికారి కానాల ఈడిగనరసింహులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ నియామకంలో అర్హత సాధించలేనివా వారికి ఉన్నత అధికారులు న్యాయం.అర్హత సాధించిన వారికి అన్యాయం.

**బాధితురాలు కెరంగి చిన్నలమ్మ ఆరోపణ. కలెక్టర్ ఫిర్యాదు.**



**అనంతగిరి మండలం. అక్టోబర్ 11. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. గుమ్మా గ్రామపంచాయతీ పరిధి కరివేసు గ్రామానికి ఆశా వర్కర్ పోస్టు మంజూరు అయినట్లు ఇటీవల కాలంలో ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా కరివేసు గ్రామానికి చెందిన స్థానిక మహిళా అభ్యర్థినిలు కేరంగి చిన్నలమ్మ. జన్నిసత్యవతి. బోయినగంగమ్మ లుసంబంధిత కార్యాలయానికిదరఖాస్తులు చేసుకోగ ఆగస్టు 26.వ తేదీన పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు సదరు మహిళలకు సమాచారం అందడంతో ముగ్గురు మహిళలు ఇంటర్వ్యూ కుహాజరయ్యారు కేరంగి చిన్నలమ్మకు సంబంధిత అధికారి అడిగిన ప్రశ్నలకు ఖచ్చితమైన సమాధానాలు ఇచ్చానని ఆశా వర్కర్ లాగిన్ ఓపెన్ చేయమని అధికారి చెప్పగా ఓపెన్ చేసి చూపించడం జరిగిందని మిగతా ఇద్దరు సరైన సమాధానాలు చెప్పలేకపోయినా జన్ని సత్యవతి అనే మహిళకు మార్కులు వేసి ఎంపిక చేశారని ఇది చాలా అన్యాయం అని అర్హత సాధించిన వారికి ఎంపిక చేయకుండా ఉన్నత అధికారులు అర్హత సాధించలేని వారికి ఎంపిక చేసిన్యాయం చేయడం ఎంతవరకు సమంజసంఅని.కేరంగి చిన్నలమ్మ శనివారం నాడు స్థానిక విలేకరులను కలిసి పత్రికా ప్రకటన విడుదల చేస్తూ జరిగిన అన్యాయం పై ఓపోయారు అయితే ఈ విషయమై ఎంపిక విధానం సరిగ్గా లేదని విచారణ జరిపి వాస్తవాలను గమనించి అర్హత పొందిన వారికి న్యాయం చేయాలని అల్లూరి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు తెలిపారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**సబ్సిడీ పప్పుశనగ విత్తన పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్**



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల కేంద్రం లో శ్రీశ్రీశ్రీ రామాలయం గుడి దగ్గర సబ్సిడీ పప్పుశనగ విత్తన పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేస్తోందన్నారు. వైసిపి గవర్నమెంట్ లో నిలిచిపోయిన సబ్సిడీ డ్రిప్ పరికరాలను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 90% సబ్సిడీతో రైతులకు అందజేస్తున్నామన్నారు. రైతులకు సకాలంలో సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అందజేసి ఆదుకుంటామని తెలిపారు. రైతులు రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రియ పద్ధతులు పాటించి సేంద్రియ వ్యవసాయం చేయాలని రైతులను కోరారు.అనంతరం రైతలకు ఏవో సురేష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్యామ్ కుమార్. గారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, వెంకటపతి, తిమ్మయ్య చౌదరి,రైతులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కించిన వైకాపా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి

**గుంతకల్లు అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):**వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త వై.వెంకటరామిరెడ్డి సూచనల మేరకు గుంతకల్లు వైయస్సార్ సిపి కార్యాలయం నందు మెడికల్ కాలేజీల ప్రవేటీకరణ కు వ్యతిరేకంగా వైకాపా కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్ ను నియోజకవర్గ నాయకులు తో వైకాపా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నైరుతి రెడ్డి మాట్లాడుతూ వందేళ్లలో కేవలం 12 మెడికల్ కాలేజీలే ఉన్నాయి, జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారు, ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి చేశారు,మరో మూడు తుదిదశ కు చేరుకున్నాయి,చంద్రబాబు ఈ మెడికల్ కాలేజీలను పూర్తి చేయడానికి మనసు రావడం లేదు, జగన్ మోహన్ రెడ్డి అన్ని సదుపాయాలు సమకూర్చినా చంద్రబాబు అడుగు ముందుకు వేయడం లేదు, మెడికల్ కాలేజ్ పై చంద్రబాబు మనసు లో కక్ష పెంచుకున్నారు, ప్రభుత్వం మెడికల్ కాలేజీలు పూర్తి



చేయడం పెద్ద కష్టమేమీ కాదు, పీపీపీ వల్ల తన మనుషులకు లాభం చేకూర్చాలన్నదే చంద్రబాబు ఆలోచన,ఇప్పటి కే ఐదు మెడికల్ కాలేజీలను తన మనుషులకు పీపీపీలో ఇచ్చేశాడు అని ప్రజలు మళ్లీ ప్రైవేట్ ఆసుపత్రులకు పోవాల్సిన పరిస్థితిని తెస్తున్నారు.ఈ కార్యక్ర మంలో పట్టణ మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, నియోజకవర్గం విభాగల అధ్యక్షులు, మైనారిటీ నాయ కులు,అనుబంధ విభాగాల అధ్యక్షులు, వార్డ్ ఇన్చార్జ్ లు,పట్టణ మరియు మండలం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దైవనామ స్మరణ బ్రతుకులకు ధన్యతను చేకూర్చుతుంది

:డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తితిదే

ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**నందవరం అక్టోబర్ 11(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో సోమలగూడూరు గ్రామం లో దైవ నామస్మరణ బ్రతుకులకు ధన్యత చేకూర్చుతుందని, సన్మార్గ వర్తనులు కావాలంటే ప్రతి వ్యక్తికి దైవభక్తి ఉండాలని అటువంటి దైవభక్తి అలవడాలంటే గుడి, బడి, ఆచార్యుడు ఈ మూడు మూల బిందువులని, ఇవి పవిత్రంగా ఉంటేనే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత ఐదు రోజుల నుండి నిర్వహిస్తున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భగవన్నామ విశిష్టతపై ప్రవచించారు.ఈ కార్యక్రమంలో



గ్రామపెద్దలు కె.రుక్మాంగధరెడ్డి, కే ఆనంద రెడ్డి, గ్రామ సర్పంచ్ యం.గోవిందు, ఆలయ ధర్మకర్త తెలుగు వీరేష్, టి.లక్ష్మన్న, గురురాజ, శ్రీనివాసులు, టి గోపాల్, టి రామచంద్ర, టి నాగేష్, బుడ్డ గోకారి, రామలింగప్ప, తిక్కయ్య పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి రెవెన్యూ క్రీడల ఎంపిక పోటీలు ప్రారంభం క్రీడాస్ఫూర్తితో జీవితంలోనూ ముందుకు సాగాలని కలెక్టర్ వినోద్ కుమార్ పిలుపు

**బాపట్ల అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో ఏడవ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాల ఎంపిక పోటీలు శనివారం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి, జాతీయ పతాకాన్ని ఎగురవేసి, వాలీబాల్ తో పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల్లో మాదిరిగానే జీవితంలోనూ గెలుపు లక్ష్యంగా పోటీతత్వంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతపురంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో బాపట్ల జిల్లా పతకాలు గెలుచుకునేలా క్రీడాకారులు కృషి చేయాలని ప్రోత్సహించారు. ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామం తప్పనిసరి అని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఆర్డీవో పి. గ్లోరియా మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో రెవెన్యూ ఉద్యోగుల బాధ్యత అత్యంత కీలకమని, క్రీడల్లోనూ అదే సమర్పణతో ముందుకు సాగాలని సూచించారు.ఆర్డీవో టి. చంద్రశేఖర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ఎక్కువ పతకాలు సాధించి జిల్లాకు గౌరవం తేవాలని ఆకాంక్షించారు. ఆర్డీవో రామలక్ష్మి మాట్లాడుతూ గెలుపు, ఓటమిని సమానంగా భావించి ఐక్యతతో బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని



పిలుపునిచ్చారు.రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు సి.హెచ్. సురేష్ బాబు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరవేయడంలో రెవెన్యూ ఉద్యోగుల పాత్ర విశిష్టమని, ఇలాంటి క్రీడలు ఉద్యోగుల్లో ఉత్సాహం నింపుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ముప్పులనేని శ్రీనివాసరావు, కార్యదర్శి ఎం. నాగేశ్వరరావు, డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్. విజయమ్మ, జిల్లా క్రీడా అధికారి కె. పాల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన ఎస్సై రామాంజనేయులు

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో)** కలకడ బస్టాండ్ దగ్గర ఉన్న బిస్మిల్లా ఆటో స్టాండ్ ఏఐటీయూసీ అనుబంధం ఆటో డ్రైవర్లకు ఏఐటీయూసీ గుర్తింపు కార్డులు కలకడ ఎస్సై మరియు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,చేత శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు అందరూ యూనిఫాం, ఆటో రికార్డులు కరెక్ట్ గా పెట్టుకోవాలని, ఎవరైనా అనుమానితులు తిరుగుతుంటే అక్రమ రవాణా జరిగితే పోలీసులకు ఆటో డ్రైవర్స్ సమాచారం అందించాలని కోరారు ఓవర్ లోడ్, ఓవర్ స్పీడ్ నడపరాదని, ప్రతి ఆటో డ్రైవర్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం వాహణ మిత్ర పథకం ద్వారా 15000 రూపాయలు ఆర్థిక సహాయం అందించినందుకు అభినందనలు తెలిపారు.ఆటో నడిపే ప్రతి డ్రైవర్ కు వాహణ మిత్ర పథకం అమలు చేయాలని కోరారు.జీవో నెంబర్ 21 రద్దు చేయాలని కోరారు.ఆటో డ్రైవర్లకు ఈయస్ఐ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ



జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహులు, సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జలాలుద్దీన్, మున్నా,ఆటో వర్కర్స్ పాల్గొన్నారు.

## డాక్టర్ బి ర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసిన విద్యార్థి సంఘం నాయకులు

**అంబేద్కర్ గారు మీరైనా ఎమ్మిగనూరు నవోదయ కోచింగ్ సెంటర్లు మరియు ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికటీ మరియు సీజ్ చేసే విధంగా జిల్లా విద్య అధికారులకు మనసును ఇవ్వండి**



**ఎమ్మిగనూరు అక్టోబర్ 11(ప్రజా జ్యోతి):** పట్టణంలో ఉన్నటువంటి నవోదయ కోచింగ్ సెంటర్లు మరియుప్రైవేట్ పాఠశాలల ను సిజ్ చేసే విధంగా జిల్లా విద్యాధికారులకి మంచి మనసు ఇవ్వండి అని విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బి ర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఉదయ్,కృష్ణ,శేఖర్ అఫ్రిది, రఘు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి నవోదయ కోచింగ్ సెంటర్లు మరియు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని జిల్లా విద్యాధికారులకి ఫిర్యాదు చేయగా వారు కొన్ని రోజుల కిందట వివిధ పాఠశాలలను విచారణ చేయడం జరిగింది. నెలలు గడుస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం అని విద్యార్థి సంఘాలుగా మేము వెళ్లి డి ఈ ఓ ను అడిగితే ఈరోజు చేస్తాం రేపు చేస్తాం అని వారు కల్లబొల్లి మాటలు చెబుతూ కాలాన్ని వెళ్ళదీయడం జరుగుతుందని విద్యార్థుల ప్రాణాలు గాలికి వదిలేసి వారి పనులే చూసుకోవడం సరైనది కాదు అని అదేవిధంగా కనీసం వీటికి పర్మిషన్ ఇచ్చినటువంటి ఎంఈఓ 1ను పైన ఎలాంటి చర్య తీసుకోకపోవడం అంటే బాధాకరమని కావున ఇకనైనా విద్యాధికారులు దీనిపైన స్పందించి ఎంఈఓ 1 సస్పెండ్ చేసి మౌలిక వస్తువ్లేని మరియు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలల ను మరియు నవోదయ కోచింగ్ సెంటర్లను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు.

## టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ చేస్తున్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ



**ప్రజా జ్యోతి దేవనకొండ** జిల్లేడుబుడకల గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులు,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్ర నాయుడు , పంపిణీ చేయడమైనది ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి పార్టీ తరపున 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయుటకు ఈ పార్టీ సభ్యత్వాలు ఉపయోగకరంగా ఉంటాయని ఇలాంటి సంక్షేమ పథకాలు ఎన్నో పార్టీ చేపట్టాలని స్ఫూర్తిగా కోరుకుంటూ మాన్యశ్రీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## ప్రేమకథ విషాదం: ధనుంజయ్, శశికళ ఆత్మహత్య

**గువ్వలదొడ్డి గ్రామంలో విషాదఛాయలు.**



**ఎమ్మిగనూరు అక్టోబర్ 11(ప్రజా జ్యోతి):** మండలం పరిధిలోని గువ్వలదొడ్డి గ్రామం లో వివాహేతర సంబంధం కొనసాగించిన ఇద్దరు ప్రేమికులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికుల వివరాల మేరకు.. ధనుంజయ గౌడ్ (27), శశికళ ప్రేమించుకున్నారు. పెద్దలు ఒప్పుకోకపోవడంతో వేరే వారిని పెళ్లి చేసుకుని ప్రేమాయాణం కొనసాగించారు. ఇటీవల తనను పెళ్లి చేసుకోవాలని ప్రియురాలు ఒత్తిడి చేయడంతో మనస్తాపానికి గురైన ధనుంజయ్ గౌడ్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ వార్త విన్న శశికళ కుప్పకూలిపోయింది. ప్రేమించిన ప్రియుడు కనపడకపోవడంతో కొద్దిరోజుల క్రితం పురుగుమందు తాగి ప్రాణాలు అర్పించింది. దీంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు ఆ ప్రేమికులది కన్నీటి వెధవగా ఉందనిచర్చించుకుంటున్నారు.

## అంగన్వాడి సెంటర్ కు నీతి అయోగ్ టీం విజిట్

**జోసఫ్, మధు సిడిపిఓ లలిత సూపర్వైజర్ అంబికా త్రివేణి**




**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలంలోని నల్లగుండ్ల మరియు పత్తికొండ పదవ సెంటర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్ కు నీతి అయోగ్ టీం జోసఫ్, మధు సిడిపిఓ లలిత సూపర్వైజర్ అంబికా త్రివేణి విజిట్ చేయడం జరిగినది ఈ విజిట్లో గృహ సందర్శన లో లబ్ధిదారులకు స్టాక్ సరిగా అందుతుందా లేదా అంగన్వాడి సెంటర్లలో మొదటి మరియు మూడవ బుధవారం కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ జరుగుతున్నాయా అని అడిగి కనుక్కోవడం జరిగినది అలాగే గ్రోత్ ఎత్తులు బరువులు టైం కి చెక్ చేస్తున్నారా లేదా అని లబ్ధిదారులను అడిగి కనుక్కోవడం జరిగినది అంగన్వాడి కేంద్రంలోని సున్నా నుంచి ఆరు సంవత్సరాల వరకు ఉన్న పిల్లలను గ్రోత్ చెక్ చేయడం జరిగినది అలాగే అంగన్వాడీ కేంద్రంలో వండిన మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించడం జరిగినది

# నకిలీ మద్యం వ్యవహారంలో అభాసుపాలైన అధికారపార్టీ

**అక్టోబర్ 11 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )-** పట్టుబడిన వారిని కోవర్ట్ అంటూ చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్- జయచంద్రారెడ్డికి టీడీపీ టిక్కెట్ ఇచ్చినప్పుడు కోవర్ట్ అని తెలియదా- 16 నెలలుగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పనిచేయించుకున్నప్పుడు కోవర్ట్ అని తెలియదా?: చంద్రబాబును సూటిగా ప్రశ్నించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నెల్లూరు వైయస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి - చిత్తశుద్ధి ఉంటే నకిలీ మద్యంపై సీబీఐ విచారణ కోరాలి - రాష్ట్ర ప్రభుత్వ పెద్దల అండతోనే నకిలీ మద్యం రాకెట్- మద్యం దుకాణాలు, బెల్ట్‌షాప్‌ల ద్వారా ఈ మద్యం విక్రయాలు- భారీగా సొమ్ము చేసుకుంటున్న ప్రభుత్వ పెద్దలు - ప్రశ్నిస్తున్న సాక్షి పత్రికపై తప్పుడు కేసులు - విలేకరుల ఇంటికి వెళ్ళి ఎక్సైజ్ పోలీసులు జులుం - మీడియా గొంతు నొక్కేందుకు కూటమి సర్కార్ తెగబడుతోంది. నకిలీ మద్యం వ్యవహారంలో పీకలలోతు వరకు కూరుకుపోయిన అధికార తెలుగుదేశం పార్టీ, దాని నుంచి బయటపడేందుకు, అరెస్టయిన వారు కోవర్టులు అంటూ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని వైయస్ఆర్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. నెల్లూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నకిలీ మద్యం తయారీ కేసులో అరెస్టయిన టీడీపీ నేత జయచంద్రారెడ్డికి వైయస్ఆర్‌సీపీతో లింకులు ఉన్నాయని, కోవర్ట్‌గా తమ పార్టీలో చేరాడంటూ సీఎం చంద్రబాబు మాట్లాడటం ఆయన దివాలాకోరుతనంకు నిదర్శనమని అన్నారు. దొరికిన దొంగలకు వైయస్ఆర్‌సీపీ కోవర్ట్ అనే ముద్ర వేసి, తప్పించుకునేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. చిత్తశుద్ధి ఉంటే దీనిపై సీబీఐ విచారణకు చంద్రబాబు సిద్దమా అని ప్రశ్నించారు. నకిలీ మద్యం మరణాలపై వాస్తవాలను వెలుగులోకి తెస్తున్న సాక్షి యాజమాన్యం, విలేకరులపై కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులతో దాడి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాలను ప్రజలకు తెలియకూడదని మీడియా గొంతు నొక్కేందుకు కూడా ఈ ప్రభుత్వం సిద్దమైందని అన్నారు. ఏపీలో ఎన్నడూ లేని విధంగా ఈ రోజు నకిలీ మద్యం మాఫియా బయటపడింది. యధేచ్ఛగా నకిలీ మద్యం తయారీ చేస్తూ, టీడీపీకి చెందిన నాయకుల పాత్ర ఆధారాలతో సహా రుజువైంది. ఒకవైపు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం, మరోవైపు వేల కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నారు. అక్రమ సంపాధన కోసం నకిలీ మద్యాన్ని తయారు చేసి విక్రయిస్తున్నారు. రాష్ట్రంలో కుటీర పరిశ్రమలా కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసి, ప్రజల ప్రాణాలను బలి చేస్తూ, సంపాధనే ధ్యేయంగా ఈ మాఫియా పనిచేస్తోంది. ఈ రాష్ట్రానికి సీఎంగా చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తంబళ్ళపల్లి నియోజకవర్గం ములకలచెరువులో మద్యం మాఫియా నకిలీ మద్యం తయారు చేస్తుంటే, ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. ఈ బాగోతం బయటపడిన తరువాత చర్యలు తీసుకుంటున్నట్లుగా నటిస్తున్నారు. మొదట మొలకలచెరువులో నకిలీ మద్యం తయారీ ఫ్యాక్టరీ బయటపడింది, తరువాత దీనిపై దర్యాప్తులో ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం గోడవున్ వెలుగుచూసింది. - ప్రభుత్వ పెద్దల అండతోనే నకిలీ మద్యం తయారీ మొలకలచెరువులోని నకిలీ మద్యం తయారీ ఫ్యాక్టరీలో స్పిరిట్, బాటిళ్లు, వివిధ బ్రాండ్స్ స్టిక్కర్లు, లేబుళ్ళు, సీళ్ళు తయారు చేసి అసలు మద్యం మాదిరిగా మార్కెట్‌లోకి తీసుకువచ్చారు. ఇంత పెద్ద వ్యవహారంలో ప్రభుత్వ పెద్దల పాత్ర చాలా స్పష్టంగా కనిపిస్తోంది. కాకలు తీరిన మద్యం మాఫియా ముఠాలు మాత్రమే ఇంత పెద్ద స్థాయిలో నకిలీ మద్యం తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయలేవు. ఇలాంటి వ్యవహారంలో టీడీపీకి చెందిన నాయకలు ఆరితేరి ఉన్నారు. వారి ద్వారానే ఈ పరిశ్రమను నిర్వహించారు. ఈ వ్యవహారంలో దాసరిపల్లి జయచంద్రారెడ్డి పేరు బయటకు వచ్చింది. 2024 ఎన్నికల్లో టీడీపీ తరుపున చంద్రబాబు నుంచి బీఫారం తీసుకుని తంబళ్లపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. మరో వ్యక్తి ఆయన బావమరిది గిరిధర్‌రెడ్డి, మిగిలిన వారిలో కట్టా సురేంద్రనాయుడు, జనార్ధన్‌నాయుడు తదితరులు ఉన్నారు. వీరంతా చంద్రబాబు, లోకేష్‌లకు అత్యంత సన్నిహితులు. ముఖ్యమంత్రి చంద్రబాబు మద్యం దుకాణాలు అన్నీ అధికారపార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, వారి అనుయాయుల చేతుల్లో పెట్టారు. ఆ దుకాణాలకు అనుబంధంగా వేల సంఖ్యలో బెల్ట్ షాప్‌లను ఏర్పాటు చేయించారు. ఈ దుకాణాలు, బెల్ట్‌షాప్‌లకు ఈ నకిలీ మద్యాన్ని సరఫరా చేస్తూ, జేబులు నింపుకుంటున్నారు. వైయస్ జగన్ హయాంలో ప్రభుత్వ ఆధీనంలోనే లిక్కర్ షాప్‌లు నడిచాయి. ఆరోజు ఎక్కడైనా నకిలీ మద్యం విక్రయాలు జరిగాయా? బాటిళ్ళపై ముద్రించిన క్యూఆర్ కోడ్‌తో ఆ మద్యానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎవరైనా తెలుసుకునేలా జాగ్రత్తలు తీసుకున్నారు. నేడు రాష్ట్రంలో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న మద్యం దుకాణాలపై ఎటువంటి నియంత్రణ లేదు. లాటరీ పేరుతో మొత్తం మద్యం దుకాణాలను కూటమి పార్టీలకు చెందిన నాయకులకు కట్టబెట్టారు. గుడి, బడి అనే తేడా లేకుండా మద్యం దుకాణాలు, బెల్ట్‌షాప్‌లను ఏర్పాటు చేసి, మద్యాన్ని తాగించడమే ఒక ఉద్యమంగా నడిపిస్తున్నారు. దీనిలో ఈ కల్తీ మద్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా సరఫరా చేసి, భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. - కోవర్ట్ పేరుతో డైవర్షన్ రాజకీయం 'జయచంద్రారెడ్డి అనే వ్యక్తి టీడీపీకి చెందిన వారు కాదు, ఆయన వైయస్ఆర్‌సీపీ నంచి వచ్చిన కోవర్ట్' అంటూ చంద్రబాబు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. 2019లో శంకర్‌యాదవ్ అనే వ్యక్తి తంబళ్ళపల్లి నియోజకవర్గం నుంచి టీడీపీ తరుపున పోటీ చేశాడు. 2024న ఆయనకు కాదని ఇదే చంద్రబాబు జయచంద్రారెడ్డికి టీడీపీ టిక్కెట్ ఇచ్చాడు. ఆయన తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేశాడు. అప్పుడు జయచంద్రారెడ్డి కోవర్ట్ అనే విషయం తెలియదా? ఎన్నికలకు ముందు జయచంద్రారెడ్డికి టిక్కెట్ ఇవ్వడం వెనుక జరిగిన దందా అందరికీ తెలిసిందే. అలాగే లోకేష్‌కు బినామీ అయిన కిలార్ రాజేష్ జోక్యంతో బేరసారాలు జరిగి, జయచంద్రారెడ్డి నుంచి డబ్బును చంద్రబాబుకు చేరేట్టుగా చేసిన తరువాతే ఆయనకు చంద్రబాబు బీఫారం ఇచ్చారు. ఇవ్వన్నీ చంద్రబాబు మరిచిపోయారా? ఓడిపోయిన తరువాత కూడా గత పదహారు నెలలుగా జయచంద్రారెడ్డి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్నాడు. అప్పుడు కూడా ఆయన కోవర్ట్ అని తెలియలేదా? కేవలం నకిలీ మద్యం బయటపడిన తరువాత మాత్రమే ఆయన కోవర్ట్ అని తెలిసిందా? మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి జయచంద్రారెడ్డి సన్నిహితుడు అని చెబుతున్నారు. ఆనాడు అదే పెద్దిరెడ్డి సోదరుడు ద్వార కానాథ్‌రెడ్డిపై జయచంద్రారెడ్డిని ఎలా పోటీకి పెట్టారో కూడా చంద్రబాబు చెప్పాలి? కట్టా సురేంద్రనాయుడు అనే వ్యక్తి డబుల్ మర్డర్ కేసులో ముద్దాయి. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జీవిత శిక్షపడిన అతడికి క్షమాభిక్ష పెట్టించి, బయటకు తీసుకువచ్చాడు. ఈ రోజు అతడు నకిలీ మద్యం కేసులో అరెస్ట్ అయ్యాడు. చంద్రబాబు తన నీడను కూడా తాను నమ్మడు. అలాంటి చంద్రబాబు జయచంద్రారెడ్డిని నమ్మి ఎలా టిక్కెట్ ఇచ్చారు? అంటే చంద్రబాబు కోవర్ట్ అంటు మాట్లాడుతున్నది పచ్చి అబద్దమే.- మీ పార్టీలో ఉన్న వీరంతా కోవర్టులేనా? వైయస్ఆర్‌సీపీలో పనిచేసిన పలువురు నాయకులు ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే శ్రీనివాసులు, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కొలుసు పార్థసారధి, వాసంశెట్టి సుభాష్, రాంప్రసాద్‌రెడ్డి ఇలా అనేక మంది టీడీపీ నుంచి గెలిచారు.



వీరంతా కూడా వైయస్ఆర్‌సీపీ కోవర్ట్‌లేనా అనేది చంద్రబాబు చెప్పాలి. జయచంద్రారెడ్డి ఈ రోజు నకిలీ కల్తీ మద్యం కేసులో దొరికిపోయాడు కాబట్టి ఆయనను కోవర్ట్ అంటున్నారా? కల్తీ మద్యం కేసులో దొరికిపోయామనే విషయం చంద్రబాబు మాటల్లోనే తెలిసిపోతోంది. ఆఫ్రికాలో మద్యం తయారీ రంగంలో అనుభవం ఉన్న జయచంద్రారెడ్డి తంబళ్ళపల్లి మొలకలచెరువులో మద్యం తయారీ ఫ్యాక్టరీలో కీలకపాత్ర పోషించారు. ఆఫ్రీకాలో అనుభవం ఉంటే, ఆంధ్రాలో ప్రభుత్వ అండ లేకుండా, అధికారపార్టీ తోడ్పాటు లేకుండా నకిలీ మద్యం తయారీ ఫ్యాక్టరీని పెట్టగలరా? ఎన్నికల అఫిడవిట్‌లోనే ఆయన తనకు ఆఫ్రికాలో లిక్కర్ ఫ్యాక్టరీలు ఉన్నట్లుగా ప్రకటించాడు. అనకాపల్లి జిల్లా పరవాడలోనూ కల్తీమద్యం రాకెట్ బయటపెడింది. అయ్యన్నపాత్రుడితో అంటకాగిన రత్తల్ రాము అనే వ్యక్తి నకిలీ మద్యం తయారు చేస్తూ పట్టుబడ్డాడు. కల్తీ మద్యం ఎక్కడ జరిగినా అధికారపార్టీ అండ, కీలకనేతలతో సంబంధాలు కనిపిస్తున్నాయి. - నకిలీ మద్యం వ్యవహారంలో తనిఖీలు ఏవీ? ఈనాడు రామోజీరావు కొడుకు కిరణ్, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణలు ఈ నకిలీ మద్యం వ్యవహారం నుంచి టీడీపీని ఎలా కాపాడాలా అని బాధపడుతున్నారు. తప్పు చేసి అడ్డంగా దొరికిపోయిన అధికారపార్టీని ఎలా బయటపడేయాలా అని తంటాలు పడుతున్నారు. ఈ కల్తీ మద్యం వ్యవహారం తరువాత అయినా రాష్ట్రంలోని మద్యం దుకాణాల్లో మద్యం సీసాలను పరిశీలించారా? తనిఖీలు నిర్వహించారా? కల్తీ మద్యం మూలాలు ఎక్కడా ఉన్నా దానిపై లోతుగా దర్యాప్తు చేయకుండా, మొత్తం వ్యవహారాన్ని డైవర్ట్ చేసేందుకే ప్రభుత్వ పెద్దలు ప్రయత్నించడం అనుమానాలకు తావిస్తోంది. దీనిని బట్టే ఈ కల్తీ మద్యం మాఫియాకు ప్రభుత్వ పెద్దలే అసలు సూత్రదారులనే విషయం అర్థమవుతోంది. కల్తీ మద్యం వ్యవహారంలో పాత్రదారులను కూడా కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రత నియోజకవర్గంలోనూ నకిలీ మద్యం తయారీ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. కేవలం పదిరూపాయల తో ఒక బాటిల్ నకిలీ మద్యంను తయారు చేసి, దానిని వంద రూపాయలకు అమ్ముతున్నారు. రాష్ట్రంలోని మద్యం దుకాణాల్లో 99 రూపాయలకే నాణ్యమైన మద్యం ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఎప్పుడైతే ఈ నకిలీ మద్యం పరిశ్రమలు ప్రారంభమయ్యాయో, ఈ 99 రూపాయల మద్యం ఆర్డర్‌లను నిలిపివేసి, ఈ కల్తీ మద్యంను దానికి బదులుగా విక్రయిస్తున్నారు. ప్రతి నాలుగు బాటిళ్ళలో ఒకటి కల్తీ మద్యంగా బయటపడుతోంది. మద్యం ప్రియుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. - సాక్షి పత్రికపై కక్షసాధింపు చర్యలు నెల్లూరు జిల్లా కలికిరి పీఎస్‌లో, నెల్లూరు రూరల్ పీఎస్‌లో సాక్షి పత్రిక విలేకరులపై, యాజమాన్యంపై రెండు కేసులు పెట్టి, ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సాక్షి పత్రిక విలేకరి ఇంట్లోకి వెళ్లి ఎక్సైజ్ పోలీసులు హంగామా సృష్టించారు. కల్తీ మద్యం తాగి చనిపోయారు అని వార్త రాసినందుకు విలేకరిపై జులుం ప్రదర్శించారు. బ్రిటీష్ హయాంలోనూ ఇలా మీడియా పట్ల వ్యవహరించి ఉండరు. నిజాలను బయటపెట్టే పత్రికలపైన వేధింపులకు పాల్పడుతున్నారు.

## విజయనగరం జిల్లా పరిషత్ చైర్మెన్ మజ్జి శ్రీను ను కలిసిన

**- వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు , రాష్ట్ర కార్యదర్శి కిల్లి సత్యన్నారాయణ , మాజీ మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్**



**శ్రీకాకుళం , జ్యోతి న్యూస్ :** విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)ను శ్రీకాకుళం జిల్లాకు చెందిన వైకాపా నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయనగరంలోని ఆయన స్వగృహంలో కలిసి ఈ సందర్భంగా తనకు పదవి కేటాయిం చడం పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. .ఈయనతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ,విజయనగరం జిల్లా పార్లమెంటరీ పరిశీలకులు కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ , పొందూరు మండల పార్టీ మాజీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజ్జి శ్రీను మాట్లాడుతూ గ్రామ గ్రామాల్లో వైసీపీ పార్టీ బలోపేతమే మనందరి ధ్యేయం కావాలన్నారు. ప్రతీ ఒక్క కార్యకర్తను కలుపుకుని రాబోయే ఎన్నికల్లో గెలుపే ప్రతీ ఒక్కరు లక్ష్యం కావాలని మన పార్టీ అధినేత మరలా ముఖ్యమంత్రి పీఠం అధిరోహించాలని తెలిపారు.

## ప్రముఖులను కలిసిన జనసేన నాయకులు వెంకట్ రాయల్






**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గ నాయకులు (తిరుపతి రూరల్ అధ్యక్షులు) వెంకట్ రాయల్ మర్యాదపూర్వకంగా పలువురు ముఖ్య నాయకులను కలిశారు.పౌర సరఫరాలు, ఆహారం వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్‌ను, అలాగే ఏపీ టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ వేములపాటిని ఆయన కలిశారు. వీరితో పాటు, జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నందు మీడియా ఇంచార్జి చక్రవర్తిని కూడా వెంకట్ రాయల్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సమావేశాలలో నియోజకవర్గ అంశాలు, పార్టీ కార్యక్రమాల గురించి చర్చించినట్లు సమాచారం.

## మద్యం షాపులపై ఎక్సైజ్ ఉక్కుపాదం

**- మద్యం షాపుల నందు పూర్తిస్థాయి పరిశీలనలు**
**- నమూనాలను సేకరించి రసాయన విశ్లేషణ నిమిత్తం విశాఖ తరలింపు**
**- నాణ్యమైన మద్యం విక్రయిస్తున్నట్లు నిర్ధారణ**
**- రాష్ట్రంలో నూతన మద్యం విధానంతో నాణ్యమైన మద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు**
**- ఎక్సైజ్ సి. ఐ వై రాజు , ఎస్.ఐ కరుణ్ ప్రసాద్**



**పొందూరు,జి సిగడాం , ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్రంలో నూతన మద్యం విధానం అమలులోకి వచ్చినప్పటి నుంచి నాణ్యమైన మద్యమును అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం , ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ నిబద్ధతతో పనిచేస్తున్నాయని ఎస్.ఐ వై రాజు అన్నారు. ఇందులో భాగంగా పొందూరు , జి సిగడాం మండలాల పరిధిలో సి.ఐ రాజు , ఎస్. ఐ పి కరుణ్ ప్రసాద్ తన సిబ్బంది తో మద్యం షాపులు ,బార్ల నందు పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించి మద్యం నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సి. ఐ మాట్లాడుతూ తమ స్టేషన్ పరిధిలో ఉన్న మద్యం దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్కడికక్కడే నమూనాలను పరీక్షించి ఆ తరువాత రసాయన విశ్లేషణ నిమిత్తం విశాఖపట్నంలో గల ఎక్సైజ్ లేబరేటరీ కి పంపించడం జరిగిందన్నారు.. ఇందులో భాగంగా గత అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు 100 నమూనాలను సేకరించి నివేదికలను తెప్పించడం జరిగింది నివేదికలో ఇచ్చిన వివరాలను బట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ సరఫరా చేస్తున్నటువంటి మద్యం పూర్తి నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నట్టుగా వెల్లడైందన్నారు. ఇకపై కూడా ప్రతి నెల అన్ని షాపుల నందు నమూనాలను సేకరించి పరీక్షించడం ద్వారా మద్యం యొక్క నాణ్యతను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. వినియోగదారులకు ఎవరికైనా మద్యం నాణ్యతకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబరు 14405 కి ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు.

## అహెూ బలం' సినిమా పోస్టర్, పాటను ఆవిష్కరణ..




**ఆళ్లగడ్డ అక్టోబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలంలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన అహెూబిలంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణలో శనివారం 'అహెూ బలం (హిస్టరీ ఆఫ్ ద మిస్టరీ)' సినిమాకు సంబంధించిన వాల్ పోస్టర్, పాటను అహెూబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీ వన్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, చిత్ర నిర్మాత శెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ అహెూబలం చిత్ర విశేషాలను వివరించారు. నవనారసింహ క్షేత్రాల యొక్క విశిష్టత, తరతరాలుగా వస్తున్న ఆచారాలను ప్రజలకు తెలియజేసే విధంగా ఈ సినిమాను తీర్చి దిద్దామన్నారు. ఈ సినిమాకు సంబంధించిన పోస్టరు, పాటను, స్క్రీన్ ను పీఠాధిపతి చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈరోజు పవిత్ర ఉత్సవాల పూర్ణాహుతి, తన పుట్టినరోజు కావడం కూడా మన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో టీడీపీ ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవ రాయుడు, చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ అభ్యర్థులను సన్మానించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 11** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ లో కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గం నందు మెగా డీఎస్సీలో ఉత్తీర్ణులైన 70 మంది అభ్యర్థులందరికీ అభినందన సభ ఏర్పాటు చేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు వి.ఎస్. ముక్తియార్, ఆసం రఘురామి రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ భర్త, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్,రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ డైరెక్టర్ శ్రీనివాసాచారి, చల్లా రాజగోపాల్ యాదవ్,బీజేపీ నాయకులు కోనేటి ప్రదీప్ రెడ్డి,జనసేన నాయకులు జిలాన్ బాషా,లింగాపురం ఏజిఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి, విద్యాశాఖ అధికారులు సావిత్రమ్మ,శోభారాణి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోనేడ లో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** గోనేడ గ్రామం శివాలయం ప్రాంగాణంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు బిజెపి సీనియర్ నాయకులు, గోనేడ ఎంపీటీసీ మెంబర్ అల్లు శివరామకృష్ణ సభ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తోట సర్వారాయుడు , ప్రధాన వక్తలుగా ఆర్ వి వి సత్య లింగేశ్వరరావు,ఎం వి వి రమణ పాల్గొన్నారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని ఆర్ఎస్ఎస్ సర్ సంఘ చాలక్ మోహన్ భాగవత్ జీ ఇచ్చిన పిలుపుమేరకు గోనేడ శివాలయం ప్రాంగణంలో శతాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు తొలుత సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ హెగ్డే వార్, గురూజీ, భారతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి, కాషాయ ధ్వజాన్ని ప్రతిష్టించి ధ్వజ ప్రణామం చేసారు ఈ సభా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రధాన వక్తలు ఆర్ వి వి సత్య లింగేశ్వరరావు, ఎం వి వి రమణ మాట్లాడుతూ 1925 విజయదశమి రోజున మహారాష్ట్ర నాగపూర్ లో డాక్టర్ జి కేవలం కొద్ది మంది సభ్యులతో ప్రారంభించిన ఆర్ఎస్ఎస్, అనేక ఆ

## పదవి కి న్యాయం చేస్తాం

**టిడిపి కి నిరంతరం సేవ చేస్తాం**
**నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం**
**రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తిని ఘనంగా సన్మానించిన మన్నూరు సొసైటీ నూతన చైర్మన్,**



**రాజంపేట అక్టోబర్ 11( ప్రజాజ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** నేడు శనివారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారిని రాజంపేట పట్టణం కు చెందిన మన్నూరు సొసైటీ నూతన చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు మరియు రాజంపేట తెలుగు తమ్ముళ్లు కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం సింగల్ విండో చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ చమర్తికి మరియు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా రాజంపేటలో మమ్ములను గుర్తించి పదవులు అందించడం చాలా సంతోషంగా ఉందని కూటమి ప్రభుత్వంలో మా పదవికి మంచి పేరు తీసుకువస్తామని అలాగే పార్టీ కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి రూరల్ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, మాజి మండల ప్రెసిడెంట్ సన్నపనేని బాపనయ్య నాయుడు, వెంకటేశ్వర్ల నాయుడు, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఈడి మడకల కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు గీతాంజలి రమణ, దగ్గుపాటి నవీన్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ నాయుడు, వెంకటేశ్వర్ల నాయుడు, మేడి కొండు రవి నాయుడు, దగ్గుపాటి రవి, లక్ష్మీనారాయణ, కళాధర్, చల్లా సుధాకర్, శ్రీనివాసరాజు, నల్లపనేని సురేంద్ర, రమేష్ తలిసేట్టి, కిషోర్, గుణకళ చిన్న, శ్రీనివాసుల నాయుడు, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13న కల్తీ మద్యం పై నిరసన కార్యక్రమం

వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు

**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 11** వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి శనివారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కల్తీ మద్యం పై 13న వైసీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర వ్యాప్తంగా కూటమి పాలనలో తయారవుతున్న కల్తీ మద్యం పై నిరసనగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సోమవారం ఎక్సైజ్ పోలీసు స్టేషను వరకు నిరసన ర్యాలీ, వినతిపత్రం అందిస్తున్నామని వివరించారు. శాంతి యుతంగా తాము నిర్వహించే ఈ కార్యక్రమానికి పోలీసులు సహకరించాలని కోరారు. మొలకల చెరువులో నకిలీ మద్యం పరిశ్రమ ప్రభుత్వ పెద్దల అండదండలతోనే జరిగిందని, ఈ కుంబకోణంలో వచ్చిన డబ్బు ఎక్కడికి వెళ్లిందో తెలియడం లేదన్నారు. మద్యం కుంభకోణంలో అరెస్టయిన వారి తరపున టిడిపి ఆస్థాన న్యాయవాది వాదిస్తారని గుర్తు చేశారు. నకిలీ మద్యం తాగితే మరణం లేదా ఆసుపత్రి పాలవుతారని వివరించారు. యూరియా కొరత తరుణంలో యూరియా వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్ బ్రాండ్




తాగితే మరణం అని తెలియదా అని ప్రశ్నించారు. మందుబాబులు జాగ్రత్త పడి కొన్ని రోజుల పాటు తక్కువ ధరకు లభించే మద్యం త్రాగరాదని సూచించారు. సుమో బ్రాండ్ మద్యంలో నకిలీ, అసలు కనిపిడితే 10 లక్షల నజరానా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, పాతకోట మునివంశీధర్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, నాయకులు గజ్జల కళావతి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

మాజీ ఎమ్మెల్యే తలారి

**తాళ్లపూడి ,అక్టోబర్11, ప్రజాజ్యోతి న్యూస్** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు కొవ్వూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే తలారి. వెంకట్రావు స్పష్టం చేశారు. తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరుశ రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ లో పాల్గొన్నతలారి. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం17 మెడికల్ కాలేజీల కి అనుమతి ఇచ్చి నిర్మాణాలు ప్రారంభించిందని, వాటిలో 11 మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధపడడం పట్ల వైసిపి ఆందోళన కార్యక్రమాలకుశ్రీకారం చుట్టిందని తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా నవంబర్ 22 వ తేదీ వరకు కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపడు




తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉచిత విద్య, వైద్యం ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ వైద్య శాలలతో సామాన్య ప్రజానీకానికి మేలు జరుగుతుందని, అదే ప్రైవేటీకరణ చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని ప్రైవేటీకరణను ప్రభుత్వం ఉపసంహరించు కోవాలని అన్నారు. ప్రైవేట్ భాగస్వా మ్యంతో నిర్మించే వైద్యశాలలో వ్యాపారం మాత్రమే ఉంటుందని, సేవాభావం ఉండదని ఆ విషయాన్ని కూటమి నాయకులు విస్మరించడం విచారకరం అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకుల సేవలపై కేజీబీవీ విద్యార్థులకు అవగాహన సదస్సు..







**చాగలమర్రి , అక్టోబర్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )** బ్యాంకుల్లో అందిస్తున్న సేవలపై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి శనివారం పేర్కొన్నారు. పట్టణంలోని వృతి విద్య కోర్సులు బాగంగా – ఐటి ఐటిఈఎస్ ట్రైనర్ గా పనిచేస్తున్న భువనేశ్వరి దేవి కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థులను పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ను సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి బ్యాంక్ సిబ్బంది విద్యార్థులకు కంప్యూటర్లో అకౌంట్లను ఏ విధంగా ఓపెన్ చేయాలని తదితర అంశాలను క్లుప్తంగా వివరించారు. అనంతరం పట్టణంలోని కస్తూర్బా పాఠశాల నుంచి" బ్యాంకింగ్ సేవలు విద్యార్థులకు అవగాహన సదస్సు"అనే కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి బ్యాంక్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాంకులు అందిస్తున్నటువంటి ఎన్నో రకాల సేవల గురించి అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మైనర్ స్టూడెంట్లకు బ్యాంకులు ఎలాంటి డిపాజిట్ అమౌంట్ లేకుండా జీరో అకౌంట్లను అందిస్తురన్నారు .ప్రతి విద్యార్థికి సేవింగ్స్ , కరెంట్ అకౌంట్లు వాటి రకాలు ఏ విధంగా వాటిని బ్యాంకులలో ప్రారంభించాలి లాంటి విషయాల గురించి , బ్యాంకుల అందిస్తున్న డిజిటల్ సేవలైన యుపిఐ, మొబైల్ బ్యాంకింగ్ గురించి తప్పక అవగాహన కలిగి ఉండాలని , అంతేకాకుండా చిన్న మొత్తాలతో పెట్టుబడులను ఎలా ప్రారంభించాలి ? వాటి ప్రాముఖ్యతలను గురించి ఆయన విద్యార్థులకు తెలిపారు. ప్రాథమిక స్థాయి విద్యార్థుల నుంచి విదేశాల్లో చదువుకునే ఉన్నత స్థాయి విద్యార్థుల వరకు వివిధ రకాల రుణాలు , ఇతర సేవలను బ్యాంకులో అందిస్తున్న తీరును వివరించారు. అసిస్టెంట్ మేనేజర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గతంతో పోలిస్తే ప్రస్తుతం ప్రతి ఒక్కరికి అరచేతిలోనే బ్యాంక్ సేవలు లభ్యమవుతున్నాయన్నారు. ఇలాంటి సేవల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రస్తుతం పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో కొందరు సైబర్ నేరాలను పాల్పడుతున్నారని విద్యార్థులు వారి తల్లితండ్రులు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ బ్యాంక్ అధికారి కూడా ఖాతాదారుల యొక్క వ్యక్తిగత వివరాలను , ఏటిఎం పిన్ నంబర్లను , మొబైల్ ఓటిపిలను అడగరని , అలా అడిగారంటే డబ్బులు కాజేసేవారని అలాంటి ఫోన్ కాల్స్ కు , మెసేజ్లకు స్పందించకూడదని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ యం.స్వప్న కుమారి , ఐటి ఉపాధ్యాయులు భువనేశ్వరి దేవి , ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి , అసిస్టెంట్ మేనేజర్ అనిల్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# పెరటాసి మాసం సందర్భంగా అన్నప్రసాద వితరణ

**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడికి అత్యంత ప్రీతికరమైన పెరటాసి మాసం నాలుగవ శనివారం సందర్భంగా, జనసేవలో నిమగ్నమైన బట్ట రమేష్ యాదవ్ (మాజీ ఎంపీపీ బీసీ రాష్ట్ర కార్యదర్శి) వారి కుటుంబసభ్యులు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 22 సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగిస్తున్న ఈ అన్నప్రసాద వితరణ సేవను బట్ట రమేష్ యాదవ్ ఈ శనివారం కూడా కొనసాగించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి, సేవ నిర్వహించిన బట్ట రమేష్ యాదవ్ కు, వారి కుటుంబసభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సేవ ద్వారా శ్రీవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



## పేద ప్రజలకు భారం కాకుండా ఉండాలని జీఎస్టీ తగ్గింపు ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్లపూడి, అక్టోబర్11,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం అన్న దేవరపేట గ్రామంలో నిర్వహించిన సూపర్ జీ ఎస్టీ– సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమానికి నియోజకవర్గ శాసన సభ్యులు ముప్పిడి. వెంకటేశ్వరరావు పాల్గొని ప్రజలకు భారం కాకుండా ఉండాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం జీఎస్టీని భారీగా తగ్గించడం జరిగిందని ప్రజలకు వివరించారు. మరియు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసి అనంతరం సమీపంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శిం చి పిల్లలకు అన్నిసక్రమంగా అందుతు న్నాయా లేదా అనేది అక్కడ ఉన్న అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకుని నేరుగా పిల్లలతో మాట్లాడ టం జరిగింది. అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ సిబ్బందికి ఎమ్మెల్యే తెలియజేశారు. ఈకార్యక్రమం లో టిడిపి యువ నాయకులుఅల్లూరి. విక్రమాదిత్య, సొసైటి అధ్యక్షులు జీవి. ప్రసాద్, కొటారు. వెంకట్రావు ,చెవ్వూరి. బంగార్రాజు, కాకర్ల. సత్యేంద్ర, కూచిపూడి. గణపతి, చెవ్వూరి. రాము,గన్నిన. సత్తిబాబు,కూటమి నాయకులు తదిత రులు పాల్గొన్నారు

## బాణాసంచా విక్రయ దుకాణాల కొరకు స్థల పరిశీలన



**తాళ్లపూడి, అక్టోబర్11, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం లో ప్రతి సంవత్సరం దీపావళి బాణాసంచా అమ్మకాలు అయ్యప్ప స్వామి గుడి పక్కన నిర్వహిస్తూ ఉంటారు. ఈ మధ్యకాలంలో ప్రమాదాలు తరచూ జరగడం ప్రాణాలు కోల్పోవడం ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం తాళ్లపూడి లో నిర్వహిస్తు న్న బాణాసంచా అమ్మకాలను ఊరికి దూరంగా నిర్వహిస్తే బాగుంటుందని పలువురి అభిప్రాయం కారణంగా తాళ్లపూడి యూనియన్ బ్యాంక్ వీధిలో రైతు భరోసా కేంద్రం వద్ద స్థల పరిశీలన చేసామని నివాస స్థలాలకు మరియు ఊరికి కొద్ది దూరం ఉండడం కారణంగా ఈ ప్రాంతాన్ని పరిశీలించినట్లు తహసిల్దార్ తెలిపారు

## యూపీఐ లావాదేవీల్లో జాగ్రత్త! మోసగాళ్ల బారిన పడొద్దు బాపట్ల ఎస్పీ హెచ్చరిక

దుకాణదారులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలి ఓటీపీలతో




**బాపట్ల అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** యూపీఐ పేమెంట్స్ ద్వారా మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు, వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ సూచించారు. డబ్బులు స్వీకరించాలంటే పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేదని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న నేషనల్ సైబర్ సెక్యూరిటీ అవగాహన మాసం కార్యక్రమాల సందర్భంగా శనివారం మాట్లాడుతూ, మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్ ఆధ్వర్యంలోని 4 సి, (ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్) అక్టోబర్‌ను సైబర్ అవగాహన మాసంగా ప్రకటించినట్లు తెలిపారు. దాంతోపాటు మార్కెట్లలో, వ్యాపార సముదాయాల్లో సైబర్ మోసాలపై పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. ఎవరైనా మీ దుకాణానికి వచ్చి యూపీఐ పేమెంట్ పేరుతో ఫోన్ తీసుకుని పిన్ అడిగితే వారు మోసం చేస్తున్నారని ఎస్పీ హెచ్చరించారు. మీ ఫోన్ ఇతరులకు ఇవ్వవద్దు, మీ ఓటీపీ ఎవరితోనూ పంచుకోకండి, అని సూచించారు. ఒకసారి సైబర్ నేరస్తుల వలలో పడితే పోయిన డబ్బు తిరిగి పొందడం చాలా కష్టమని చెప్పారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా (డబ్ల్యూ డబ్ల్యూ. డాట్ సైబర్ క్రైమ్. గవర్నమెంట్. డాట్ ఇన్) వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సమీప పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## అంబేద్కర్ విగ్రహ ధ్వంసంపై మంత్రి అనిత తీవ్ర దిగ్భ్రాంతి

: నూతన విగ్రహానికి నివాళులు



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** గంగాధర నెల్లూరు నియోజకవర్గం, వెదురుకుప్పం మండలం, దేవళంపేట గ్రామంలో భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన దుశ్చర్యపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత గారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సంఘటన జరిగిన స్థలాన్ని ఆమె నేరుగా సందర్శించి, అదే ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ పర్యటనలో హోంమంత్రితో పాటు పలువురు కీలక ప్రజా ప్రతినిధులు ఆమెకు తోడుగా ఉన్నారు. ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం. థామస్, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, మడకశిర శాసనసభ్యులు యం.ఎస్. రాజు, సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవాయి విజయశ్రీ, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ మరియు చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు సి.ఆర్. రాజన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఏమాత్రం సహించబోదని, ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మెడికల్ కాలేజీల కోసం కోటి సంతకాల ఉద్యమానికి బాపట్లలో ప్రారంభం

వైఎస్ జగన్ పిలుపు మేరకు, కోన రఘుపతి ఆదేశాలతో బాపట్ల వైసిపి కార్యాలయంలో కోటి సంతకాల పోస్టర్ ఆవిష్కరణ



**బాపట్ల అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల ఉద్యమం కు బాపట్ల నియోజకవర్గంలో శుభారంభం అయింది. బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆదేశాలపై, బాపట్ల వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం లో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కోటి సంతకాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జీవో నంబర్ 204 ద్వారా రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల స్థాపనకు నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్న 500 పడకల హాస్పిటల్ మెడికల్ కాలేజీ ప్రాజెక్టులు, వైఎస్ జగన్ పాలనలోనే వాస్తవ రూపం దాల్చాయని, ప్రజల ఆరోగ్యహక్కును కాపాడే దిశగా ఈ ప్రాజెక్టులు అమూల్య మైనవని తెలిపారు .వైఎస్ జగన్ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజల భాగస్వామ్యంతో కోటి సంతకాల కార్యక్రమం ను బాపట్లలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు సంకల్పించారు. బాపట్ల నియోజకవర్గంలో ఉన్న 1,90,000 మంది ఓటర్లు గవర్నర్ కి పంపించే పత్రాలపై తమ సంతకాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్న పోతుల హరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి పట్టణ అధ్యక్షుడు కాగితా యత్రయ్య యువజన నాయకుడు సిహెచ్ చెంచయ్య మండల అధ్యక్షుడు మరుప్రోలు ఏడుకొండల రెడ్డి బాపట్ల జిల్లా బూత్ కమిటీ ఉపాధ్యక్షుడు ఈనగలూరి మాల్యాద్రి వైసిపి ఆర్టిఐ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జోగి రాజా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గమని కృష్ణమూర్తి కటికల యెహొషువ పిరుకల జోసెఫ్ మూలపాలెం సర్పంచ్ అనిల్ కుమార్ నాయకులు, పట్టణ అధ్యక్షులు, మహిళా విభాగం ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రవేటీకరణను అడ్డుకుంటాం

- ఏ పేద వాడికి వైద్య విద్య దూరం కాకుడన్నదే వైకాపా లక్ష్యం : మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు
- వైద్య విద్యను పేదవారికి అందుబాటులోకి తెచ్చిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి
- ప్రతీ ఒక్క కార్యకర్త వైకాపా పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : వైకాపా రాష్ట్ర కార్యదర్శి దుంపల రామారావు

**పలాస ,ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశాన్ని మాజీ మంత్రి సీదిరి అప్పల రాజు ఆధ్వర్యంలో సర్వసభా సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సర్వసభా సమావేశంలో భాగంగా మెడికల్ కాలేజీల ప్రైవేట్ పరం చేసే విధానాన్ని వ్యతిరేకించే కోటి సంతకాల ప్రజా ఉద్యమం , డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో. వైకాపా రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు (లక్ష్మణ రావు) పాల్గొన్నారు .గ్రామ కమిటీలు, ప్రభుత్వం మెడికల్ కళాశాలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేసే విధానాన్ని వ్యతిరేకిస్తూ ఈ సర్వసభా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా సీదిరి అప్పల రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం స్వార్థ పూరితంగా చేపడుతున్న మెడికల్ కళాశాలల ప్రవేటికరణను వైకాపా ప్రభుత్వం అడ్డుకుని తీరుతుందన్నారు. మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా పేద విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్ష గా మార్చారన్నారు. ఈ సందర్భంగా దుంపల రామారావు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం , ఆరోగ్యం కోసం నాడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలను నిర్మిస్తే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వాటిని ప్రవేట్ సంస్థలకు దారాదత్తం చేస్తుందన్నారు. అన్ని వర్గాలకు వైకాపా ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తులతో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా పార్టీ మరింతగా బలపడుతుందన్నారు. పీపీపీ విధానం అమలుతో ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రభుత్వం తెరలేపిందన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు , మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిలర్లు, నాలుగు మండలాల పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు రాష్ట్ర అనుబంధ విభాగ అధ్యక్షులు , జిల్లా కార్యదర్శిలు జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు పాల్గొన్నారు.




# చమర్తి ని సన్మానించిన సిద్ధవటం సుండుపల్లి సొసైటీ నూతన చైర్మన్లు





శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్
ఇచ్చిన పదవులకు న్యాయం చేస్తాం
సహకరించిన వారికి ధన్యవాదములు

**రాజంపేట అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** కొత్తగా సిద్ధవటం మండలంలో వివిధ పదవులు పొందిన చైర్మన్లు,డైరెక్టర్లు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు సిద్ధవటం మండలానికి చెందిన నూతన చైర్మన్లు మరియు అనుబంధ కమిటీ సభ్యులు మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిద్ధవటం మండల సింగల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామా నాయుడు, శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్ మరియు సుండుపల్లి సింగల్ విండో చైర్మన్ బెల్లాల రమణయ్య వారి బృందం మాట్లాడుతూ మాకు ఈ పదవులు రావడానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇన్చార్జి జగన్మోహన్ రాజు గారికి,టిడిపి అధిష్టానం కు కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి లో కష్టపడ్డ నాయకులను గుర్తించి పదవులు అందించడం చాలా ఆనందంగా ఉందని,మంచిగా పని చేసి పార్టీ కి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తామని అలాగే పార్టీ నీ బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటూ నిరంతరం పార్టీ కోసం పని చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారం మోహన్ రెడ్డి, సుండుపల్లి టిడిపి మండల అధ్యక్షుడు కల్లేరెడ్డప్ప, రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష, పెద్దపల్లి గ్రామ సర్పంచ్ ప్రతినిధి కుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, ప్రసాద్ రాజు, మండల బీసీ నాయకులు పుత్తబాబు, వీరనాల రామచంద్ర,మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, పాలకొండయ్య యాదవ్, రమణ యాదవ్, రమణ, హరి ప్రసాదు, మురళి, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

మంత్రి మండిపల్లి

మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** శనివారం రోజు సాయంత్రం స్థానిక మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు, అర్జీలు మంత్రి గారికి సమర్పించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుతో విని, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి గారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మరియు నాయకులు మంత్రి గారికి దుశ్యాలువా పుష్పగుచ్ఛములతో ఘనంగా సన్మానించారు.



## సత్తమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న మురళీ రాజు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ?5,000 విరాళం అందజేత



**కాకినాడ అక్టోబర్ 11 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** జగ్గంపేట మండలం రామవరం నేషనల్ హైవే వద్ద ఉన్న సత్తమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సీపీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు గారు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకొని, భక్తులతో కలసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మురళీ రాజు ఆలయ అభివృద్ధి కోసం ?5,000 విరాళం అందజేశారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం..!



**సీతారామపురం అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి న్యూస్)** సీతారామపురం మండలంలోని స్వామి చెరువు సమీపంలో గల అటవీ ప్రాంతంలో శనివారం గుర్తుతెలియని ఓ మృతదేహం లభ్యమైంది. వివరాల్లోకి వెళితే మేకల కాపరి మేకలు పోషించుకోవడానికి అటవీ ప్రాంతంలోకి వెళ్ళగా దుర్వాసన రావడంతో వెళ్లి చూడగా అక్కడ గుర్తు తెలియని స్థితిలో మృతదేహం పడి ఉండడాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి పోలీసులు రెవిన్యూ సిబ్బంది చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం పూర్తిగా కుళ్ళిన వాసన వస్తూ గుర్తుపట్టలేని స్థితిలో ఉండడంతో మృతదేహాన్ని పోస్ట్ మార్టం కు పంపించి పూర్తి దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

## సత్య ప్రసాద్ కుటుంబానికి మాజీ స్పీకర్ పరామర్శ



**పాలకొండ , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస మాజీ ఎమ్మెల్యే పైడి శ్రీరామూర్తి కుమారుడు పైడి సత్యప్రసాద్ అనారోగ్యంతో ఢిల్లీలో మృతి చెందారు. ఆయన మృతదేహం శనివారం పాలకొండ తన నివాసానికి తీసుకొని వచ్చారు ఈ వార్త తెలుసుకున్న మాజీ స్పీకర్ ,వైకాపా రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పాలకొండ లో ఆయన నివాసానికి వెళ్లి మృత దేహం మీద పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకకూని , ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ఆయన సత్ప్రవర్తన అందరికీ ఆదర్శప్రాయమని ఆయన మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు.సత్య ప్రసాద్ గతంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా పని చేశారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిసిసి మెంబర్ గా పని చేశారని ఆయన గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో బూర్జ జడ్పిటిసి బెజ్జిపురపు రామారావు రాష్ట్ర పంచాయతీరాజ్ జాయింట్ సెక్రెటరీ వావిలి పెల్లి మురళి తదితరులు పాల్గొన్నారు

## రాజుపాలెంలో అగ్నిప్రమాద బాధితులను ఆదుకున్న ఎమ్మెల్యే ప్రశాంతమ్మ....!

- సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ...!
- కాలిపోయిన ఒక్కో ఇంటికి 25 వేల ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందజేత...!





**కొడవలూరు అక్టోబర్ 11(ప్రజా జ్యోతి న్యూస్)** కొడవలూరు మండలం రాజుపాలెం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో 4 ఇళ్ళు కాలి బుగ్గయి పోయాయి. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. అధికారులను సహాయక చర్యలకు ఆదేశించారు. దగ్ధమైన ఒక్కో ఇంటికి 25వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం తరుపున ఇల్లు మంజూరు చేయిస్తామమని బాదితులకు హామీ ఇచ్చారు.

# వై నాట్ 175 అన్నారు.. 11 సీట్లకు పరిమితం అయ్యారు..





**ప్రజలు బుద్ధి చెప్పిన.. మీరు మారలేదు..!**
**అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే విమర్శలు ..!**
**రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారిని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు..!**
**టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎల్ సి ఆర్ , మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి..!**

**వింజమూరు అక్టోబర్ 11(ప్రజా జ్యోతి న్యూస్)** వై నాట్ 175 అన్నారు.. 11 సీట్లకు పరిమితం అయ్యారు.. ప్రజలు బుద్ధి చెప్పిన మీ బుద్ధి మారలేదని..ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే కూటమి ప్రభుత్వంపై, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారి పై విమర్శలు చేస్తున్నారని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి ఎల్ సి రమణారెడ్డి, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి ప్రతిఘటించారు. శనివారం వింజమూరులోని వి ఆర్ ఫంక్షన్ ప్లాజాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అవుతుండడంతో వైసిపి నాయకులకు వణుకు పుడుతూ అర్థం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. వరికుంటపాడు మండలం విరువూరు లో జరిగిన వైసిపి ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సూపర్ సిక్స్ పథకాలు సూపర్ ఫ్లాప్ అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ ప్రజలను సంతోషంగా ఉంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ని ప్రకటించి 16,347 ఉపాధ్యాయులను నియమించిందన్నారు. అలాగే రైతులు ఇబ్బంది పడుతున్న ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దు చేసింది అన్నారు. తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంపు, ఏడాదికి మూడు సిలిండర్లు, స్త్రీ శక్తి పథకంతో ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం, పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు.గతంలో విధ్వంసకర పాలనలో ప్రజలు విసిగిపోయారని దుష్ట పాలన నుండి ప్రజలకు విముక్తి కలిగించిన చంద్రబాబు నాయుడు ఎంతో విజయంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. కూటమి ప్రభుత్వ పాలన, ఎమ్మెల్యే శ్రీకాకుళ సురేష్ చేస్తున్న అభివృద్ధి ని చూసి ఓర్వలేక వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి సేవా తత్పరుడైన ఎమ్మెల్యే కాకర్లను విమర్శించడం దారుణంగా ఉందన్నారు.నియోజకవర్గంలో ఏ ఒక్క పని కూడా చేపట్టకుండా కాలం గడిపి ఈరోజు పని చేసే నాయకులను విమర్శిస్తున్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి పై అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. ఆయన ఎలాంటి అవినీతికి పాల్పడకుండా సేవాభావంతో పనిచేస్తున్న విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్యమంత్రి అమలుపరుస్తున్న సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేస్తూ నిరంతరం ప్రజలతో మమేకమై ఉన్నారన్నారు. అలాంటి నాయకుని కాకాని ఈ విధంగా మాట్లాడడం సభ్యతగా లేదన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని అప్పసముద్రం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా 8 మంది చిన్నారులు క్షతగాత్రులు గాగా వెంటనే ఆయన పరామర్శించి వారి భరోసా కల్పించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో మాట్లాడి సీఎం సహాయ నిధి నుండి ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించడం జరిగిందన్నారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తీరుస్తున్నారన్నారు. వింజమూరు సిహెచ్ లో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. సుమారు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధిని చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. కాకర్ల ఎన్ఆర్ఐ అని అధికారం ఇస్తే ఈ విధంగా చేస్తారని మేకపాటి అభినవరెడ్డి విమర్శించడం ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. మట్టి మాఫియా ఇసుక మాఫియా చేస్తున్నారని మీరు విమర్శిస్తున్నారు. కానీ ఎమ్మెల్యే మట్టి మాఫియాను రాత్రి సమయంలో కూడా వెంటాడి వేటాడి పట్టుకుని సంబంధిత అధికారులకు అప్పగిస్తున్నారని అలాంటి విషయాలు మీకు కనిపించవా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే నిరంతరం పేదవారి సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం తపనపడే ఎమ్మెల్యే రావడం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఐ మోహన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, సొసైటీ డైరెక్టర్లు గని శ్రీనివాసులు నాయుడు, కోడూరు నాగిరెడ్డి ,నాయకులు చేబ్రోలు వసంతరావు, గువ్వల కృష్ణారెడ్డి ,ఏగినేని శ్రీనివాస నాయుడు, గాలి శేషయ్య, ఎం రాయుడు, గురజాల వాసు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర నాయుడు, ఆరికొండ శ్రీనివాసులు ,పల్లాపుఅంకయ్య, తదితరులు ఉన్నారు.

# సైన్యంలా కదిలివైఎస్ఆర్ సిపి సత్తా చూపిద్దాం

**మెడికల్ కళాశాలల ప్రైవేటీకారణకు వ్యతిరేకంగా పోరాడు దాం**
**రచ్చబండ ద్వారా పల్లె పల్లెనా,వాడ వాడలా, వీధి వీధినా సంతకాలు సేకరిద్దాం**
**రాయచోటిలో వైఎస్ఆర్ సిపి కోటి సంతకాల సేకరణ పోస్టర్ల ఆవిష్కరణలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**

**రాయచోటి అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)**సైన్యం లా కదిలి వైఎస్ఆర్ సిపి సత్తా చాటుదామని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శనివారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఆయన వైఎస్ఆర్ సిపి నాయకులతో కలసి కోటి సంతకాల పోస్టర్లు ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కళాశాలలపై కోటి సంతకాలతో ప్రజల ఆవేదనను, ఆక్రందనను , రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వస్తున్న వ్యతిరేకతను సంతకాల రూపంలో చేర్చి వైఎస్ జగన్ ద్వారా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామం, వార్డు నందు పర్యటించి ప్రజలతో సంతకాలు సేకరించి, తమ పార్టీ కమిటీల నియామకాలను పూర్తిచేసుకుని, ప్రభుత్వంపైన పోరాటాలకు సిద్ధమయ్యామన్నారు. అందులో భాగంగా నవంబర్ 22 వరకు రచ్చబండ, సంతకాల సేకరణ కార్యక్రమాలు, 26న నియోజకవర్గాల్లో ర్యాలీలు నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీ, 23న నియోజకవర్గాల నుంచిజిల్లా కేంద్రానికి సంతకాల సేకరణ ప్రతుల తరలింపు, 24న జిల్లా కేంద్రాల నుంచి పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించి గవర్నర్ కోటి సంతకాల ప్రతులను అందచేసే విధంగా కార్యాచరణ కొనసాగుతుంద న్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,రామాపురం జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, పట్టణ అధ్యక్షుడు నవాజ్, వైఎస్ఆర్ సీపీ మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాష, జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, రాష్ట్ర కార్యదర్శి జాఫర్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు ఎస్ పి ఎస్ రిజ్వాన్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, మున్సిపల్ విభాగపు రాష్ట్ర కార్యదర్శి రియాజుర్ రెహమాన్, షబ్బీర్ , సాదక్ అలీ,ఫయాజ్ అహమ్మద్,రౌనక్, గౌస్ ఖాన్,ఇర్ఫాన్,ఆల్తాఫ్, అన్నా సలీం,



నియోజక వర్గ మేధావుల ఫోరం అధ్యక్షుడు జానం రవీంద్ర యాదవ్, రాష్ట్ర మహిళా కార్యదర్శి జానం రాధ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ పర్వీన్, పట్టణ మహిళా అధ్యక్షురాలు నాజనీన్, కౌన్సిలర్లు సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, గువ్వల బుజ్జిబాబు, జి ఎం డి ఇర్షాద్ ,నవాజ్ క్రిష్,యువజన విభాగపు రాష్ట్ర కార్యదర్శి సూరం సుబ్బారెడ్డి, రాయచోటి అశోక్,యూత్ అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, శాలివాహన సంఘ అధ్యక్షుడు నాగేంద్ర, నిస్సార్ అహమ్మద్,భుక్తియార్ తదితరులు పాల్గొన్నారు.

# చేపల వినియోగం పెంచేందుకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన....







రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్,గారు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత గారు

**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 11** కర్నూలు జిల్లాలో చేపల వినియోగం పెంచేందుకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద యూనిట్లు మంజూరు చేయడం జరుగుతోందని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.శనివారం నన్నూరు టోల్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన వైబ్ ఇన్ రెస్టారెంట్ లో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద చేపల విలువ ఆధారిత యూనిట్ ను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరుత , జిల్లా కలెక్టర్ డా ఎ సిరి తో కలిసి మంత్రి, ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేపల ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా మత్స్యకారులకు ఆదాయ వనరులు పెరుగుతాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపల విలువ ఆధారిత యూనిట్ల ద్వారా మత్స్య పరిశ్రమను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. స్థానికంగా లభ్యమయ్యే చేపలతో ఆరోగ్యకరమైన, పోషక విలువలతో కూడిన వంటకాలను క్వాలిటీతో స్పెషల్ గా ఐటమ్స్ అందించడం ఈ రెస్టారెంట్ ప్రత్యేకత ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ చేపల విలువ ఆధారిత యూనిట్ లో భాగంగా ప్రజల్లో చేపలు, రొయ్యలు, పీతల వినియోగం పై అవగాహన కల్పించే విధంగా జిల్లాలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద ఈ యూనిట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ఇందులో 75 శాతం చేపలు, రొయ్యలు, పీతల ఐటమ్ లు ఉంటాయని, మిగిలిన 25 శాతం చికెన్, మటన్ లాంటి వంటకాలు ఉంటాయన్నారు.. యూనిట్ యొక్క ధర 50 లక్షలు అని, ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుండి 60 శాతం సబ్సిడీ అందచేయడం జరిగిందన్నారు.. మిగిలిన 40 శాతం లబ్ధిదారుని వాటాగా ఉంటుందన్నారు.. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ చేపలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు కంటి చూపుకి మంచిది అందువల్ల ప్రజలు చేపలు బాగా తిని ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి రెస్టారంట్ లు ఏర్పాటు చేయించి ప్రోత్సాహకాలు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మత్స్య శాఖ, డిప్యూటీ డైరెక్టర్ డా.రంగనాథ్ బాబు,టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి, టీడీపీ నాయకులు పెరుగు పురుషోత్తం రెడ్డి,నిర్వాహకులు ఆర్ఎం,షర్మిలి,సందీప్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో వికలాంగుడైన వ్యక్తికి పింఛను మంజూరు చేయండి

౨ కుటుంబం వేడుకోలు




**రామాపురం అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** వికలాంగుడైన కుటుంబ సభ్యునికి పింఛను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్, ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలను రామాపురం మండలానికి చెందిన ఓ కుటుంబం కోరింది. కురప్పల్లె తండా (పి) కసిరెడ్డిగారిపల్లెకు చెందిన రెడ్డినాయకు గతేడాది జూన్లో జరిగిన ప్రమాదంలో చేతులు, కాళ్లు చచ్చుబడి మంచానికే పరిమితమయ్యారని తెలిపారు. నెలనెలా మందులకు రూ.10 వేల వరకు ఖర్చవుతోందని, వికలాంగ పింఛను మంజూరు చేయాలని భార్య, కుమారుడు విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ కుటుంబానికి టిడిపి తరఫున ఒక ఔట్సోర్సింగ్ జాబ్ కావాలని సీఎం చంద్రబాబు నాయుడు సార్ గారికి సార్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సార్ గారికి వేడుకుంటున్నాం ప్రభుత్వం తరఫున మన లోకేష్ సార్ గారికి మిమ్మల్ని అడగడం జరుగుతున్నది యు నాకు ఆర్థిక సాయం చేయాలి గవర్నమెంట్ తరఫున అందరికీ.

## ప్రైవేట్ ఆస్పత్రులకు ఇవ్వాల్సిన ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి,

రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం



**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 11** రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ హాస్పిటల్స్ కి ఆరోగ్యశ్రీ నిధులు 2 వేల 700 కోట్ల రూపాయలు ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రికి ఎగనామం పెట్టడం రాష్ట్ర ప్రభుత్వం యొక్క దిగుజారుడుతనం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం ఒక ప్రకటనలో మండిపడ్డారు ఈ విషయాలన్నీ వైద్యులు , వైద్యశాల యజమానులు ఎవరికి చెప్పలేక రోడ్లమీద కొచ్చి ఉద్యమాలు చేయలేక నలిగిపోతున్నారు కొంతమంది వైద్యశాల యజమానులు గట్టిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధులు విడుదల చేయమని అడిగితే కక్ష సాధింపు చర్యలకు పూనుకొని ఆసుపత్రుల యజమానుల పైన తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం నీతి నిజాయితీ మరచి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నది తక్షణమే నిధులు విడుదల చేయకపోతే రాష్ట్రములోని పేషెంట్స్ చావు బ్రతుకుల్లో ఉంటారు డబ్బులు చెల్లించి ఈ రోజుల్లో ఏ వర్గ ప్రజలు కూడా వైద్యం చేయించుకోలేని పరిస్థితి కావున ఇప్పటికైనా ఇలాంటి అత్యవసర పరిస్థితిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం వైద్యశాలలకు విడుదల చేయాల్సిన ఆరోగ్యశ్రీ నిధులు తక్షణమే విడుదల చేయాలి కక్ష సాధింపులకు పోకూడదు ప్రజల ప్రాణాలు కాపాడాలి లేనిపక్షంలో ఎంత మంది ప్రజలు ప్రాణాలు ప్రాణాలు పోగొట్టుకుంటారో తెలియని పరిస్థితి ఉన్నది . కావున ఈ విషయమై తక్షణమే ప్రభుత్వ స్పందించాలని నిధులు విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే నెట్వర్క్ హాస్పిటల్ యాజమాన్యాలకు మద్దతుగా ప్రజలను కలుపుకొని ప్రత్యక్ష ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు

## నాణ్యత తో పాటు పరిశుభ్రత పాటించని రెస్టారెంట్ హెూటల్స్ పై చట్టపరమైన చర్యలు తప్పవు

**రాయచోటి మున్సిపాల్టీ సిబ్బందితో కలిసి 13 రెస్టారెంట్ హెూటళ్లను తనిఖీలు నిర్వహించిన ఆహారభద్రత విభాగం అధికారులు**

**వంట గది ఇతర ప్రాంతాలు పరిశుభ్రత లేని 7 హెూటళ్లకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు వెల్లడి**




**రాయచోటి అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** అన్నమయ్య జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ గారి ఆదేశాల మేరకు, మున్సిపాల్టీ సిబ్బందితో కలిసి ఆహార భద్రతా విభాగం అధికారులు రాయచోటి పట్టణం బస్టాండ్ ప్రాంతంలోని 13 హెూటళ్ళ మరియు రెస్టారెంట్లను పరిశుభ్రత మరియు పారిశుధ్య పరిస్థితులపై తనిఖీ చేశారు.హెూటళ్ళు మరియు రెస్టారెంట్లను తనిఖీ చేసి,వంట గదిలలో పరిశుభ్రత పాటించని 7 హెూటళ్ల కు నోటీసులు జారీ చేశారు. వంటగది మరియు భోజన,హెూటల్ పరిసరప్రాంతాలను ప్రాంతంలో పరిశుభ్రత తో ఉంచుకోవాలని సూచించారు.అదే విధంగా ఆహార భద్రత నియమాలను ప్రతి ఒక్కరు కూడా పాటించాలని లేని యెడల చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

## వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ లూక్ గారు ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం.

భేటీ బచావో బేటి పడావో బాలికను రక్షిద్దాం





**(ప్రజాజ్యోతి న్యూస్) వెల్దుర్తి అక్టోబర్ 11** బాలికలు చదివిద్దాం కస్తూర్బా పాఠశాలలో బాలికలతో అవగాహన కార్యక్రమం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా జరిపారు.కిశోర బాలికలకు అంతర్జాతీయ బాలిక దినోత్సవం యొక్క ప్రాముఖ్యత వివరించడం మరియు ఏదైనా సమాజంలో సమస్య ఎదురైనప్పుడు 1098. 181.100 నంబర్లు ప్రభుత్వం హెల్ప్ లైన్ ల ఏర్పాటు చేసింది ఈ నంబర్లపై అవగాహన ఇవ్వడం జరిగింది “బాలికగా నీలోనే మార్పు- రండి ముందుకు అనే నినాదంలో చదువు పట్ల సాధికారతో మనము మన ఆశయాన్ని సాధించగలము బాలికలకు సూపర్వైజర్ పద్మావతి తెలియజేసింది. బేటి బచావో భేటీ పడావో దీని ప్రాముఖ్యత గురించి పూర్తిగా సూపర్వైజర్ సరస్వతమ్మ శ్రీదేవి బాలికలకు వివరించరి అదేవిధంగా బాలికలతో ప్రతిజ్ఞ చేయించి ఎస్సే కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది బాలికలకు క్రీడలపై ఉండే వాటి ప్రయోజనాల గురించి తెలియజేసి ఆట పోటీలు జరిపి 1.2.3.వ బహుమతి బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి పట్టణం టీచర్స్ కస్తూర్బా పాఠశాల టీచర్స్ మాధవి వెంకటేశ్వరమ్మ బాలికలు పాల్గొన్నారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com